


# న్యూస్ తెలంగాణ

సమగ్ర తెలుగు దిన పత్రిక

www.newstelangana.in Follow us on:

సంపుటి : 7 సంచిక :271 గురువారం 21 నవంబర్ 2024 ఎడిటర్ : సాయి మనోహర్ పేజీలు : 10 వెల : 3/-

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahaboob Nagar, Nizamabad, Rajanna Sirisilla.



హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రసారమవుతున్న " న్యూస్ తెలంగాణ " నందు పనిచేయుటకు జిల్లాల వారీగా నియోజకవర్గాల వారీగా అర్హత, అనుభవం ఉన్న రిపోర్టర్లు కావలెను

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను

సీనియర్లకు ప్రాధాన్యత

ఆశక్తి కలవారు సంప్రదించగలరు

ఇంటర్వ్యూలు జరుగుచున్నవి

తెలంగాణ News TV న్యూస్ తెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక

H.O. : 2-3-720/1/A/5, 3rd Floor, Zinda Tilismath Road, Ganga nagar, Amber Pet, Hyderabad-500013

: 9063286369,7993110686,


## ఐదు దశాబ్దాల తర్వాత తొలిసారి

### గయానాలో పర్యటించిన ప్రధానిగా మోదీ రికార్డు



-గయానా రాజధాని జార్జ్‌టౌన్‌కు చేరుకున్న ప్రధాని

-మోదీకి ఘనస్వాగతంతోపాటు గార్డ్ ఆఫ్ ఆనర్

-గయానా పార్లమెంటులో ప్రసంగించనున్న మోదీ

-ఆ దేశ అధ్యక్షుడు ఇర్ఫాన్ అలీతో ద్వైపాక్షిక చర్చలు

గత 56 ఏళ్లలో గయానాను సందర్శించిన తొలి భారత ప్రధానిగా నరేంద్రమోదీ రికార్డులకెక్కారు. బుధవారం గయానా రాజధాని జార్జ్‌టౌన్‌కు చేరుకున్న మోదీకి ఘన స్వాగతంతోపాటు గార్డ్ ఆఫ్ ఆనర్ లభించింది. విమానాశ్రయంలో గయానా అధ్యక్షుడు మొహమద్ ఇర్ఫాన్ అలీ భారత ప్రధానికి స్వాగతం పలికారు. గయానా అధ్యక్షుడితో మోదీ ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొంటారు. అలాగే, ఆ దేశ పార్లమెంటు సమావేశాల్లో ప్రత్యేకంగా ప్రసంగిస్తారు.



# రాజన్న సిరిసిల్ల జిల్లాపై సీఎం రేవంత్ వరాలజల్లు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 20: రాజన్న సిరిసిల్ల జిల్లాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (వరాల జల్లు కురిపించారు. జిల్లాలో పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, భూమి పూజలు చేయనున్నారు. ప్రజాపాలన తొలి ఏడాదిలోనే మొత్తం రూ.694.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టారు సీఎం. రూ. 76 కోట్లతో చేపట్టే శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పనులకు ధర్మగుండం వద్ద శంఖుస్థాపన చేయనున్నారు.రూ.35.25 కోట్లతో చేపట్టే అన్నదానం సత్రం నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు.

# దేశానికే ఆదర్శం తెలంగాణ పోలీసులు: డిజిపి జితేందర్

సిరిసిల్ల, తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శమని రాష్ట్ర డిజిపి జితేందర్ తెలియజేశారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎస్పీ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించగా డిజిపి రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. .అనంతరం మాట్లాడుతూ నూతన కార్యాలయ





## శబరిమలకు 18 ప్రత్యేక రైళ్లు

-డిసెంబరు 6 నుంచి జనవరి 1 వరకు అందుబాటులోకి

-నేటి నుంచి అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభం

హైదరాబాద్, హైదరాబాద్ సిటీ, నవంబరు 19 : శబరిమల య్యప్పను దర్శించుకునే భక్తుల కోసం 18 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది.

బెల్టు షాపు పెడితే..


# బెల్టు తీస్తా:

-ఎవరైనా క్రైమ్ కు పాల్పడితే తాట తీస్తానన్న చంద్రబాబు

-వైసీపీ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని విమర్శ

-రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని వ్యాఖ్య

మద్యం అమ్మకాలు పారదర్శకంగా ఉండాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేవలం వైన్ షాపుల ద్వారా మాత్రమే అమ్మకాలు జరగాలని చెప్పారు. ఎవరైనా బెల్టు షాపులు పెడితే... వారి బెల్టు తీస్తామని మాస్



## గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు విచారణ వాయిదా




హైదరాబాద్ : గ్రూప్-1 నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరి విచారణను నవంబర్ 26వ తేదీకి వాయిదా వేసింది. జీవో-29, ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది.కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్‌ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారని తెలుస్తోంది. అయితే అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు.



## టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి

హైదరాబాద్: హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో టీడీపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని ఆ పార్టీ ఫోర్‌మెన్ కమిటీ సభ్యులు నాగు నగేష్ సూచించారు. టీడీపీ సభ్యత్వం నమోదు చేయించాలని కోరారు. మంగళవారం దోమలగూడలోని పార్టీ నగర కార్యాలయంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర టీడీపీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.100 చెల్లించి క్రీయాశీల సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5 లక్షల బీమాను పార్టీ కల్పిస్తుందన్నారు.

## జగన్ అడ్డంగా

# దొరికేశారా..

వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ ఐదేళ్లలో రాష్ట్రాన్ని ఎంత అస్తవ్యస్తంగా పాలించారో కూటమి ప్రభుత్వం ఆధారాలతో బయటపెడుతోంది. అభివృద్ధిలో రాష్ట్రం ఏ విధంగా వెనుకపడింది.. యువత, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాలను జగన్ ఎంత మోసం చేశారు.. వైసీపీ అసమర్థ పాలనలో రాష్ట్ర ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో అందరికీ తెలిసిన విషయమే. దీనికి ప్రతిఫలంగా ఎన్నికల్లో ఓటర్లు తీర్పునిచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన



తర్వాత 2019 నుంచి 2024 వరకు వైసీపీ పాలనలో జగన్ తీసుకున్న తెలివితక్కువ

# రాజన్న సిరిసిల్ల జిల్లాపై సీఎం రేవంత్ వరాలజల్లు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 20: రాజన్న సిరిసిల్ల జిల్లాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. జిల్లాలో పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, భూమి పూజలు చేయనున్నారు. ప్రజాపాలన తొలి ఏడాదిలోనే మొత్తం రూ.694.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టారు సీఎం. రూ. 76 కోట్లతో చేపట్టే శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పనులకు ధర్మగుండం వద్ద శంఖుస్థాపన చేయనున్నారు.

రూ.35.25 కోట్లతో చేపట్టే అన్నదానం సత్రం నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. రూ. 45 కోట్లతో చేపట్టే మూల వాగు బ్రిడ్జి నుంచి దేవస్థానం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. రూ. 166 కోట్లతో చేపట్టే వైద్య కళాశాల, హాస్టల్ బ్లాక్ నిర్మాణ పనులకు సీఎం భూమి పూజ చేస్తారు. రూ.50 కోట్లతో నూలు డిపో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. రూ. 52 కోట్లతో కొనరావుపేట మండలంలో చేపట్టే హై లెవెల్ బ్రిడ్జి పనులు, రూ. 3 కోట్లతో నిర్మించే డ్రైన్ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.235 కోట్లతో 4696 మిడ్




మానేరు రిజర్వాయర్ నిర్వాసితులకు నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల పనులకు భూమి పూజ చేస్తారు.మేడిపల్లి మండలంలో జూనియర్ కళాశాల రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రానికి శంకుస్థాపన చేయనున్నారు. సిరిసిల్ల లో రూ. 26 కోట్లతో నిర్మించిన ఎస్పీ కార్యాలయ భవనం, వేములవాడలో రూ. కోటి 45 లక్షలతో నిర్మించిన జిల్లా గ్రంధాలయ భవనం, రూ. 4 కోట్ల 80 లక్షలతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారురు. గల్ఫ్ దేశాలలో మరణించిన 17 కుటుంబాలకు 85 లక్షల పరిహారం పంపిణీ చేయనున్నారు. 631 శివశక్తి మహిళా సంఘాలకు రూ.102 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును సీఎం రేవంత్ పంపిణీ చేయనున్నారు.

### ఉడుము పవర్ అంటే ఇదీ..

కాగా.. ఉదయం వేములవాడ రాజన్న ఆలయానికి చేరుకున్న సీఎం రేవంత్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆపై శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆపై ముఖ్యమంత్రి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. రాజన్న ఆలయంలో దర్శనానంతరం సీఎం రేవంత్ ప్రజా విజయోత్సవం సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్, శ్రీధర్ బాబు, దామోదర రాజానర్సింహ, పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

# జగన్ అడ్డంగా దొరికేశారా.. .

వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ ఐదేళ్లలో రాష్ట్రాన్ని ఎంత అస్తవ్యస్తంగా పాలించారో కూటమి ప్రభుత్వం ఆధారాలతో బయటపెడుతోంది. అభివృద్ధిలో రాష్ట్రం ఏ విధంగా వెనుకపడింది.. యువత, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాలను జగన్ ఎంత మోసం చేశారు.. వైసీపీ అసమర్థ పాలనలో రాష్ట్ర ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో అందరికీ తెలిసిన విషయమే. దీనికి ప్రతిఫలంగా ఎన్నికల్లో ఓటర్లు తీర్పునిచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2019 నుంచి 2024 వరకు వైసీపీ పాలనలో జగన్ తీసుకున్న తెలివితక్కువ నిర్ణయాలను శాసనసభ ద్వారా ప్రజల ముందు పెడుతున్నారు. ప్రాజెక్టుల నిర్మాణం ఎంత మందకొడిగా సాగింది. రివర్స్ టెండరింగ్ పేరుతో రాష్ట్రాన్ని ఏ విధంగా రాష్ట్రాన్ని అధోగతి పట్టించారనే విషయాన్ని చర్చల ద్వారా ప్రభుత్వం ప్రజలకు తెలియజేస్తోంది. దేశంలో అద్భుత పాలన అంటూ గొప్పలు చెప్పుకున్న వైసీపీ నేతల బండారాన్ని కూటమి ప్రభుత్వం బయటపెడుతోంది. జగన్ దుర్మార్గపు ఆలోచనలతో రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, రాష్ట్రాన్నికి ఎంతో నష్టం చేశారని సీఎం చంద్రబాబు శాసనసభ సాక్షిగా తెలిపారు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని పట్టించుకోకుండా వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందనే ఆరోపణలు ఉన్నాయి. జగన్ పాలనలో ప్రతిరోజు అప్పుల కోసం వెంపర్లాడే పరిస్థితులు ఉండేవి. పరిశ్రమల ఏర్పాటుపై ఎటువంటి దృష్టి పెట్టలేదు. ఫలితంగా రాష్ట్రానికి ఆదాయం రాకపోగా.. అప్పులు పెరిగాయనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో తన పాలనలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు జగన్ కూటమి ప్రభుత్వంపై ఎదురుదాడి చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.

### కవరింగ్ కోసం..

తన తప్పులు ప్రజల్లోకి వెళ్లకుండా ఉండేందుకు జగన్ కష్టపడుతున్నారట. ప్రభుత్వంలోకి వచ్చి ఆరు నెలలైనా పూర్తికాకముందే కూటమి ప్రభుత్వంపై ఎదురుదాడి చేయడంతో పాటు.. పాలన సరిగ్గా లేదని ప్రచారం చేస్తే.. ప్రభుత్వం చెప్పే అంశాలు ప్రజల్లోకి వెళ్లకుండా ఉంటాయనే ఆలోచనలో వైసీపీ ఉన్నట్లు తెలుస్తోంది. తమ అసత్య ప్రచారాల చుట్టూ ప్రజల దృష్టిపెట్టేలా చేస్తూ ఐదేళ్ల పాలనలో తమ ప్రభుత్వం చేసిన అక్రమాలు, తప్పులపై ప్రజల్లో చర్చ జరగకుండా తప్పించుకోవచ్చనే ఓ దుర్మార్గపు ఆలోచనలో వైసీపీ అధ్యక్షులు జగన్ ఉన్నారనే చర్చ జరుగుతోంది. తన తప్పులను కవరింగ్ చేసుకోవడం కోసం ఇతరులపై అసత్యాలు ప్రచారం చేయడాన్ని ఓ పనిగా వైసీపీ పెట్టుకుందనే అనుమానాలను కూటమి నాయకులు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా జగన్ చేసిన అక్రమాలు, దుర్మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, ఐదేళ్ల పాలనలో చేసిన అరాచకాలను ప్రజల ముందు పెడతామని కూటమి నేతలు చెబుతున్నారు.

### అడ్డంగా దొరికేశారా..

గత ప్రభుత్వంలో అవగాహన లేమితో, కక్షపూరితంగా



తీసుకున్న నిర్ణయాల కారణంగా జరిగిన నష్టంపై ప్రభుత్వం ఇప్పటికే దృష్టి పెట్టింది. గత వైసీపీ ప్రభుత్వంలో తీసుకున్న అనాలోచిత నిర్ణయాలపై వివరాలను సేకరించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ సమగ్ర దర్యాప్తుతో అడ్డంగా దొరికిపోయామని గ్రహించిన వైసీపీ ప్రజల దృష్టి మరల్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుందనే చర్చ జరుగుతోంది. సీఎంగా ఉన్న సమయంలో ఏడాదికి ఒకసారి కూడా మీడియా ముందుకు రాని జగన్.. ప్రస్తుతం వారానికోసారి వచ్చి అబద్ధాలు చెప్పేందుకు మీడియా ముందుకు వస్తున్నారంటూ కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. చివరికి తన తప్పులను కవర్ చేసుకునేందుకు జగన్ మాత్రం తెగ కష్టపడుతున్నారట.

## ఐదు దశాబ్దాల తర్వాత తొలిసారి

# గయానాలో పర్యటించిన ప్రధానిగా మోదీ రికార్డు

**-గయానా రాజధాని జార్జ్‌టౌన్‌కు చేరుకున్న ప్రధాని**

**-మోదీకి ఘనస్వాగతంతోపాటు గార్డ్ ఆఫ్ ఆనర్**

**-గయానా పార్లమెంటులో ప్రసంగించనున్న మోదీ**

**-ఆ దేశ అధ్యక్షుడు ఇర్ఫాన్ అలీతో ద్వైపాక్షిక చర్చలు**

గత 56 ఏళ్లలో గయానాను సందర్శించిన తొలి భారత ప్రధానిగా నరేంద్రమోదీ రికార్డులకెక్కారు. బుధవారం గయానా రాజధాని జార్జ్‌టౌన్‌కు చేరుకున్న మోదీకి ఘన స్వాగతంతోపాటు గార్డ్ ఆఫ్ ఆనర్ లభించింది. విమానాశ్రయంలో గయానా అధ్యక్షుడు మొహమద్ ఇర్ఫాన్ అలీ భారత ప్రధానికి స్వాగతం పలికారు. గయానా అధ్యక్షుడితో మోదీ ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొంటారు. అలాగే, ఆ దేశ పార్లమెంటు సమావేశాల్లో ప్రత్యేకంగా ప్రసంగిస్తారు. సెకండ్ ఇండియా-కరికోమ్ సమావేశంలో గయానా ప్రధాని గ్రెనెడాతో సమావేశమవుతారు. కరికోమ్ అనేది కరీబియన్ కమ్యూనిటీ. ఇది ఈ ప్రాంతంలో ఆర్థిక సహకారం, ఏకీకరణ పెంపునకు పాటుపడుతోంది. ఇందులో 21 దేశాలు ఉండగా అందులో 15 సభ్య దేశాలు, మిగతా ఆరు అసోసియేట్ దేశాలు. 185 సంవత్సరాల క్రితం గయానాకు



వలస వచ్చిన పురాతన భారతీయ కమ్యూనిటీలలో ఒకదానికి గౌరవం లభించబోతున్నట్టు పర్యటనకు ముందు మోదీ ఒక ప్రకటనలో తెలిపారు. భాగస్వామ్య వారసత్వం, సంస్కృతి, విలువలపై వ్యూహాత్మక దిశానిర్దేశం చేయడంపై అభిప్రాయ మార్పిడి చేసుకోనున్నట్టు పేర్కొన్నారు. భారత్-గయానా మధ్య సంబంధాలను బలోపేతం చేయడం, ప్రాంతీయ భాగస్వామ్యాన్ని అన్వేషించడమే మోదీ పర్యటన లక్ష్యం.


# బెల్టు షాపు పెడితే.. బెల్టు తీస్తా:

**-ఎవరైనా క్రైమ్ కు పాల్పడితే తాట తీస్తానన్న చంద్రబాబు**

**-వైసీపీ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని విమర్శ**

**-రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని వ్యాఖ్య**

మద్యం అమ్మకాలు పారదర్శకంగా ఉండాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేవలం వైన్ షాపుల ద్వారా మాత్రమే అమ్మకాలు జరగాలని చెప్పారు. ఎవరైనా బెల్టు షాపులు పెడితే... వారి బెల్టు తీస్తామని మాస్ వార్నింగ్ ఇచ్చారు. బెల్టు షాపులు లేకుండా స్థానిక ఎమ్మెల్యేలు చూసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో ఎవరైనా క్రైమ్ కు పాల్పడితే తాట తీస్తానని హెచ్చరించారు. అమ్మాయిలు, మహిళలపై సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు పెడితే అదే వారికి ఆఖరి రోజు అన్నారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజలు తనను ఆదరించారని... ఎక్కువసార్లు ప్రజలు తనను సీఎం చేశారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో తనను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని... జైలుకు కూడా పంపించారని అన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా తాను ప్రజల కోసమే పని చేశానని చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని అన్నారు. కీలక సమయంలో ప్రజలు తమకు ఘన విజయం అందించారని చెప్పారు. కేంద్రం అన్ని



విధాలుగా సాయం చేస్తోందని చెప్పారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని అన్నారు.అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ. 4 వేలకు పెంచామని చంద్రబాబు చెప్పారు. 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. వైసీపీ పాలనలో రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. అప్పులను లెక్కలతో సహా అసెంబ్లీలో చూపించామని చెప్పారు. పేదలకు పక్కా ఇళ్లను నిర్మించిన ఘనత టీడీపీకే దక్కుతుందని అన్నారు.

## హైదరాబాద్‌లో.. టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి

హైదరాబాద్: హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో టీడీపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని ఆ పార్టీ ఫోర్‌మెన్ కమిటీ సభ్యులు నాగు నగేష్ సూచించారు. టీడీపీ సభ్యత్వం నమోదు చేయించాలని కోరారు. మంగళవారం దోమలగూడలోని పార్టీ నగర కార్యాలయంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర టీడీపీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.100 చెల్లించి క్రీయాశీల సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5 లక్షల బీమాను పార్టీ కల్పిస్తుందన్నారు.ఈ వార్తను కూడా చదవండి: %ఎఎఎవతీఖుఝుఎ%: ఎమ్మెల్యే గాంధీ రాజీనామా చేసి గెలవాలి.. ఆయన గాంధీ పేరుపెట్టుకున్న గాడ్సే



సమావేశంలో ఫోర్‌మెన్ కమిటీ సభ్యులు ఎండీ.అన్వర్, ఏఎసరావు, సురేందర్, చాంద్రాయణగుట్ట నియోజకవర్గ నాయకులు సబి ఉద్దీన్, రఫీ, రావుల వెంకటరమణ, వెంకటసాయి, సందీప్, యాకుత్‌పుర నియోజకవర్గ నాయకులు ఎండీ.షఫీ, వై.శ్రీకాంత్, చార్మినార్ నాయకులు జోగిందర్‌సింగ్, రెహమాన్, గోషామహల్ నాయకులు ఊర్మిళదేవి, నందకిషోర్, బహదూర్‌పుర నాయకులు ఎంఏ.రెహమాన్, కార్వాన్ నాయకులు సురేందర్‌సింగ్, మలక్‌పేట నాయకులు పాల్గొన్నారు.

# శబరిమలకు 18 ప్రత్యేక రైళ్లు

**-డిసెంబరు 6 నుంచి జనవరి 1 వరకు అందుబాటులోకి**

**-నేటి నుంచి అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభం**



హైదరాబాద్, హైదరాబాద్ సిటీ, నవంబరు 19 :

శబరిమల అయ్యప్పను దర్శించుకునే భక్తుల కోసం 18 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. డిసెంబరు 6వ తేదీ నుంచి జనవరి 1 వరకు ఈ రైళ్లు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని సీపీఆర్‌వో శ్రీధర్ తెలిపారు. హైదరాబాద్(మౌలాలి) నుంచి కొల్లాంకు డిసెంబరు 6, 13, 20, 27 తేదీల్లో, మచిలీపట్నం నుంచి కొల్లాంకు డిసెంబరు 2, 9, 16, 23, 30 తేదీల్లో ప్రత్యేకరైళ్లు నడుస్తాయని వెల్లడించారు. అలాగే తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి మౌలాలికి డిసెంబరు 8, 15, 22, 29 తేదీల్లో, కొల్లాం నుంచి మచిలీపట్నంకు డిసెంబరు 4, 11, 18, 25, జనవరి ఒకటవ తేదీల్లో ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ రైళ్లకు అడ్వాన్స్ బుకింగ్ బుధవారం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమవుతుంది.

## గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు విచారణ వాయిదా

హైదరాబాద్ : గ్రూప్-1 నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరి విచారణను నవంబర్ 26వ తేదీకి వాయిదా వేసింది. జీవో-29, ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది.

తీర్పు వెలువడే వరకు

కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్‌ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారని తెలుస్తోంది. అయితే అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు. అన్ని పిటిషన్లను అదే వారంలో కంప్లీట్ చేద్దామని జడ్జిలు చెప్పినట్లు సమాచారం. ఈ పిటిషన్లపై కౌంటర్‌లకు ప్రభుత్వ తరపు అడ్వకేట్లు సిద్ధంగా ఉండాలని జడ్జిలు సూచించారని తెలిసింది.

## దేశానికే ఆదర్శం తెలంగాణ పోలీసులు: డిజిపి జితేందర్

సిరిసిల్ల,: తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శమని రాష్ట్ర డిజిపి



జితేందర్ తెలియజేశారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎస్పీ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించగా డిజిపి రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు..అనంతరం మాట్లాడుతూ నూతన కార్యాలయ సేవలు ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి వచ్చాయన్నారు. శాంతి భద్రతల సంరక్షణలో దేశానికే ఆదర్శవంతంగా తెలంగాణ పోలీసింగ్ నిలుస్తుందని, సాంకేతికత దన్నుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ముందంజలో ఉందన్నారు. పోలీసు వ్యవస్థలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ మెరుగైన భద్రత వ్యవస్థను రాష్ట్రంలో నెలకొల్పడం జరుగుతుందని, రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడే అంశంలో వ్యక్తులు శాశ్వతం కాదని, వ్యవస్థలు మాత్రం శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు.ప్రజలకు మేలు చేసే పాలసీలను, వ్యవస్థల ఏర్పాటులో తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, జిల్లా పోలీస్ కార్యాలయ భవనం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు. ఎస్పీ ఛాంబర్ లో అఖిల్ మహాజన్ కు డిజిపితోపాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథరెడ్డి, పోలీస్ కార్పొరేషన్ ఎండి రమేష్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ, ఆర్.ఐ లు,సి.ఐ లు,ఎస్.ఐ లు డిపిఓ సిబ్బంది, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.


## తుమ్మల యుగంధర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య



**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) నవంబరు20**

బుదవారం క్యాంప్ ఆఫీసులో వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు తనయుడు డైనమిక్ లీడర్ తుమ్మల యుగంధర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కామేపల్లి మండలం సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య

## కూటిగల్ హెల్త్ సెంటర్ లో ఏ ఎన్ ఏం గైరాజర్



**మద్దూరు నవంబర్ 20(న్యూస్ తెలంగాణ)** మండలంలోని కూటిగల్ గ్రామానికీ చెందిన ఏ ఎన్ ఏం విధులకు గైరజార్ అవుతు రోగులకు వైద్య సేవలు అందించడం లేదనీ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. బుదవారం గ్రామంలోని న్యూస్ తెలంగాణ ప్రతినిధి హెల్త్ సెంటర్ ను సందర్శించగా ఆశ కార్యకర్తలు ఇంటికీ బోజనానికి వెళ్ళగా ఏ ఎన్ ఏం మాత్రం విధులకు రాలేదని గ్రామస్థులు తెలిపారు. చాల మంది రోగులు హెల్త్ సెంటర్ వద్దకు వచ్చి లేరని చూసి వెనుదిరిగి పోయారన్నారు. ప్రభుత్వం మారుమూల గ్రామాలకు వైద్య సేవలు అందించేందుకు లక్షల రూపాయలు నేల నెల ఖర్చు ఏ ఎన్ ఏంలను నియమిస్తే వైద్య సేవలు అందించడం మానేసి ప్రభుత్వ ఖజానా ఖాళీ చేయడం తప్ప రోగులకు సరైనా సేవలు అందించడం లేదనీ గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి కూటిగల్ గ్రామ ఏ ఎన్ ఏం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో వైద్యాధికారి సుధీర్ ను ఫోన్ ద్వార అరా తీయగా అందుబాటులో లేరు.

## కమలాకర్ మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మకు నివాళులు అర్పించిన వద్ది రాజు



**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) నవంబరు20**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి స్వర్గీయ లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.కరీంనగర్ లోని గంగుల నివాసంలో బుధవారం లక్ష్మీనర్సమ్మ నెల మాసికం సందర్భంగా ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీలు ఆమె చిత్రపటానికి పూలువేసి ఘనంగా నివాళు లర్పించారు.

## ఆర్గానిక్ టీ సెంటర్ ను ప్రారంబించిన తుమ్మల యుగంధర్




**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) నవంబరు 20**

బుదవారం ఉదయం స్థానిక గట్టయ్య సెంటర్లో పూ నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "టీ వనం" ఆర్గానిక్ టీ సెంటర్ ను ప్రారంభించిన యువ నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మిక్కిలినేని నరేందర్,పగిడిపల్లి సత్యనారాయణ,నాగండ్ల దీపక్ చౌదరి,సంపేట శ్రీనివాస్,అల్లే సాయి కిరణ్, యలనాటి కోటేశ్వరరావు,నల్లమోతు లక్ష్మయ్య,బెల్లంకొండ వాసు, రఘునాధపాలెం యూత్ కాంగ్రెస్ నాయకుడు పోతనబోయిన నాగరాజు,బొమ్మ ఉదయ్,అవాజ్ గౌస్,కాంపాటి వెంకన్న,పరీద్ ఖాద్రి, తుపాకుల శ్రీనివాస్,కూరపాటి ఉదయ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండాపూర్ పల్లే దవాఖాన ముందే ఆ పరిశుభ్రం

### - పట్టించుకోని అధికారులు.....విజృంభిస్తున్న దోమలు

**మద్దూరు నవంబర్ 20(న్యూస్ తెలంగాణ)** మండలంలోని కొండాపూర్ గ్రామంలోనీ పల్లే దవాఖాన ముందే మురికి నిలిచి దొమలకు నిలయంగా మారిందని గ్రామస్థులు బుదవారం విలేఖర్లకు తెలిపారు. ఈ సందర్బంగా గ్రామంలోని పల్లే దవాఖానను సందర్శించిన న్యూస్ తెలంగాణ ప్రతినిధికి పలు ఆసక్తి కర విషయాలు వెలుగులోకి వచ్చాయి. గత కొన్ని ఏళ్లుగా వైద్య సిబ్బంది పల్లే దవాఖానలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు అందులో వుండే రోగులకు వైద్య సేవలు అందించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు విధుల్లో ఉన్నా వైద్య సిబ్బంది దవాఖానా ముందే ఉన్నా మురికి నీటి నుండీ దోమలు వచ్చి కుట్టడంతో పాటు వైద్యానికి వచ్చినా రోగులను దోమలు కట్టడంతో గ్రామస్థులు అనారోగ్యానికి గురవుతున్నారని గ్రామస్థులు తెలిపారు.తక్షణమే పల్లే దవాఖాన ముందు ఉన్నా మురికి నీటినీ నిలువ లేకుండా చేసి గ్రామస్తులను రోగాల బారి కాపాడాలని కోరుతున్నారు.




అదే విధంగా పల్లే దవాఖానకు ఉన్నా శెటర్ కింది భాగంలో చిలుము పట్టి రంధ్రం పడడంతో పాములు, విష పురుగులు అందులోకి రావడంతో బిక్కు బిక్కు మంటూ విధులు నిర్వహిస్తున్నామని స్ధానిక వైద్య సిబ్బంది తెలిపారు.

# యాదాద్రీశున్నీ సన్నిధిలో మంత్రి శ్రీధర్ బాబు

- **యాదగిరిగుట్టలో ప్రత్యేక పూజలు**
- **ఆలయ అభివృద్ధి పనులపై ఆరా**
- **స్వాగతం పలికిన ఆలయ అధికారులు**
- **పూర్ణ కుంభంతో స్వాగతం..వేద పండితుల ఆశీర్వచనాలు**

**యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ / 20 / న్యూస్ తెలంగాణ తెలుగు దినపత్రిక**

తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బుధవారం రోజు ఉదయం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి భాస్కరరావు ఘన స్వాగతం పలికారు. తూర్పు రాజగోపురం వద్ద ఆయనకు ఆలయ సాంప్రదాయాల ప్రకారం ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనాలు అందజేశారు. క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామిని తొలత మంత్రి శ్రీధర్ బాబు దర్శించుకున్నారు. స్వామివారి అభిషేకం అనంతరం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి , అమ్మ వాళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు మంత్రికి స్వామివారి లడ్డు ప్రసాదాన్ని మరియు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అభివృద్ధి పనులపై ఆరా తీశారు. వేంచే పు మండపం ప్రాంగణంలో నుంచి ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు.



టెంపుల్ సిటీ , తులసి కాటేజ్ పనుల కోసం ఆలయ ఈవో భాస్కరావుతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఆలయ అధికారులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం మద్దూరు మండల నూతన కార్యదర్శిగా ఎండి షఫీక్ హమ్మద్

**మద్దూరు నవంబర్ 20(న్యూస్ తెలంగాణ)**

మద్దూరు మండల కేంద్రంలో జరిగిన సిపిఎం ఆరో మహాసభలో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కార్మిక, కర్షకులకోసం మండలంలో అన్ని వర్గాల ప్రజల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని తెలిపారు గత మూడు సంవత్సరాలుగా చేసిన పోరాటాలను సమీక్షించుకొని రాబోవు మూడు సంవత్సరాల పాటు మండలంలో అనేక సమస్యలపై పోరాటం చేయడానికి ఈ మాస బానిక తీర్మానాలు చేసుకొని భవిష్యత్తులో



మండలంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం స్ఫూర్తి తోటి పోరాటాలకు సిద్ధమవుతుందని అన్నారు. అనంతరం ఈ మహాసభలో సిపిఎం ప్రతినిధులు ఎండి షఫీక్ అహ్మద్ గారిని మద్దూరు మండల నూతన కార్యదర్శిగా ఎన్నుకున్నారని తనతో పాటు మండల కమిటీ సభ్యులుగా సుంకొజు ప్రశాంత్, నారదాసు కనకయ్య, కొండూరు ఎల్ల స్వామి, బెజాడి మల్లారెడ్డి, అల్ల రమేష్ ఎన్నికైనట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి , చెట్టిపల్లీ సత్తిరెడ్డి,రాళ్లబండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, కొంగరి వెంకట్ మావో, చోప్పరి రవికుమార్,తాడూరి రవీందర్ ,బండకింది అరుణ్ కుమార్ ,దాసరి ప్రశాంత్ తదితరులు పాల్గోన్నారు.

## బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ హనుమంతు జెండగే కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం

- **యాదాద్రి భువనగిరి జిల్లాలో అన్ని శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు మీడియా ప్రతినిధులు నాయకులు నాకు సహకరించి నందున నాకు సంతృప్తినిచ్చింది**
- **అందరికి ధన్యవాదములు ఎండోమెంట్ కమీషనర్ టూరిజం డైరెక్టర్ హనుమంత్ కే. జండగే**

**యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ / 19 / న్యూస్ తెలంగాణ తెలుగు దినపత్రిక** యాదాద్రి భువనగిరి జిల్లాలో అన్ని శాఖల అధికారులు , ప్రజా ప్రతినిధులు , మీడియా ప్రతినిధులు , వివిధ సంఘము నాయకులు నాకు సహకరించినందున సంతృప్తిగా ఉందని అందరికి ధన్యవాదములు తెలియజేసిన ఎండోమెంట్ కమీషనర్ , టూరిజం డైరెక్టర్ హనుమంత్ కే. జండగే అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం రోజు సాయంత్రం ఏడు గంటలకు కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో బదిలీపై వెళ్లిన కలెక్టర్ హనుమంత జెండగే మాట్లాడుతూ ఒక్క సంవత్సరం పాటు యాదాద్రి భువనగిరి జిల్లాలో కలెక్టర్ గా భాధ్యతలు స్వీకరించినప్పటి నుండి అధికారులను , అందరినీ సమన్వయం చేసుకుంటూ , ఎలక్షన్ సమయంలో మంచిగా పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. పని తీరులో సమర్ధుడు , సౌమ్యుడు , మంచి ప్లాన్ ప్రకారం పనిచేసే సమర్ధవంతుడు హనుమంత్ కే. జండగే మంచి పేరు తెచ్చుకున్నారని జిల్లా కలెక్టర్ హనుమంత రావు కొనియాడారు. డి సి పి రాజేష్ చంద్ర మాట్లడుతూ అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికలలో ఇద్దరం కలసి పనిచేయడం జరిగిందన్నారు. ఉన్నత పదవులకు వెళ్లాలని కోరుకుంటున్నాను.మంగళవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎండోమెంట్ కమిషనర్ , టూరిజమ్ డైరెక్టర్ గా బదిలీ పై వెళ్తున్న సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం కలెక్టర్ హనుమంత రావు , బదిలీ పై వెళ్లిన హనుమంత్ కే. జండగే ను శాలువా , పూల భోకే తో ఘనంగా సన్మానించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు







కలెక్టర్ గంగాధర్ శాలువా , భోకే లతో సత్కరించారు. అనంతరం జిల్లాకు ఆయన చేసిన సేవలు మరువ లేమని , అధికారులు కొనియాడారు. మున్సిపల్ కమిషనర్లు , జిల్లా అధికారులు , మండల స్థాయి అధికారులు కూడా జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జండగే , రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్ ను శాలువాలతో సన్మానించి , మోమెంట్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ , సీఈఓ శోభారాణి , డి ర్ డి ఓ నాగిరెడ్డి , జేఏసీ చైర్మన్ ఉపేందర్ రెడ్డి , ఆర్డీఓలు కృష్ణారెడ్డి , శేఖర్ రెడ్డి , రామిరెడ్డి , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్ , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో ఎరువుల విత్తనాల దుకాణాలను తనిఖీ చేసిన ఏవో

**- ప్రభుత్వం ఆమోదించిన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలి**
**- ఎమ్మార్పీ కంటే ఎక్కువ అమ్మితే అట్టి డీలర్ల పై కఠిన చర్యలు**
**- భువనగిరి మండల వ్యవసాయ శాఖ అధికారి డి. మల్లేష్**



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ / 20 / న్యూస్ తెలంగాణ తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని పలు ఎరువుల విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయ శాఖ అధికారి డి. మల్లేష్ బుధవారం రోజు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్ ఆరంభమైందనీ డీలర్లు అందరూ నాణ్యమైన ప్రభుత్వంచే ఆమోదించబడిన విత్తనాలు మాత్రమే రైతులకు అమ్మాలని , ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ అమ్మినట్లయితే అట్టి డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటానన్నారు. దుకాణంకి వచ్చిన విత్తనాలకు సంబంధించిన పత్రాలను రిజిస్టర్ లను కంపెనీ ద్వారా వచ్చిన బిల్లులను తనిఖీ చేయడం జరిగినదనీ , భువనగిరి మండలంలో ఇప్పటివరకు 6000 క్వింటాళ్ల వరి విత్తనాలు రావడం జరిగిందనీ తెలిపారు. ఇందులో 4800 కింటాళ్లు రైతులకు అమ్మడం జరిగిందని , ఇంకా 2200 క్వింటాళ్ల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయనారు. మండలంలో డి ఎ పి , యూరియా , కాంప్లెక్స్ ఎరువులు కూడా సరిపడా అందుబాటులో ఉన్నాయని , డి ఎ పి ఎరువుకు ప్రత్యామ్నాయంగా , సూటిరువులైన సింగిల్ సూపర్ ఫాస్పేట్ , కాంప్లెక్స్ , ఎరువులను వాడాలని ఆయన సూచించారు. నానో యూరియాను , నానో డీఏపీ ను కూడా రైతులు వాడి రసాయన ఎరువుల ఖర్చులు తగ్గించుకోవాలని ఏవో రైతులను కోరారు.

# 24న ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**- ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్ ఏచూరి ప్రాంగణంలో నిర్వహణ**
**- ముఖ్య వక్తలుగా ప్రొఫెసర్ నాగేశ్వర్, వి. కృష్ణయ్య**
**- దేశ ప్రయోజనాల కోసమే ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక**
**- నల్లచట్టాలు, సీసీఏకు వ్యతిరేకంగా వేదిక ఉద్యమాలు**
**- సామాజిక స్పృహ..ఆనాటి స్ఫూర్తిని మననం చేసుకుంటాం**
**- వేలాదిగా తరలిరానున్న ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులు**
**- ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక కన్వీనర్లు వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఎం. సుబ్బారావు**

ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) నవంబరు20 ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో ఖమ్మంలోని ఎస్ ఆర్ గార్డెన్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో 24వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు కార్యక్రమ కన్వీనర్ వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఎస్ ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక కన్వీనర్ ఎం.సుబ్బారావు తెలిపారు. ఈ సమ్మేళనానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులు వెయ్యి నుంచి 15 వందల మంది వరకు హాజరుకానున్నట్లు చెప్పారు. దీనికి ముఖ్య వక్తలుగా ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ కార్యదర్శి వి. కృష్ణయ్య హాజరవుతారని పేర్కొన్నారు. ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు, సుబ్బారావు మాట్లాడారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు ఎస్ఎఫ్ఐ జెండాను అత్యంత సీనియర్ నాయకులు ఆవిష్కరించాక, రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ ఉంటుందన్నారు. అనంతరం ప్రముఖ ఉపన్యాసకులు ప్రొఫెసర్ నాగేశ్వర్, మరో వక్త వి. కృష్ణయ్య, ఢిల్లీ జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రెసిడెంట్ ఐసీ ఘోష్ (ఇంకా ఖరారు కాలేదు) ప్రసంగిస్తారని వివరించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల కళా సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి 1970 నుంచి ఎస్ఎఫ్ఐలో పనిచేసిన ప్రస్తుత, మాజీ ప్రముఖ ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న అనేకమంది హాజరవుతారని తెలిపారు. ఈ సమ్మేళనం నిర్వహించే ఎస్ ఆర్ గార్డెన్ ప్రాంగణానికి ఎస్ఎఫ్ఐ మాజీ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి, మీటింగ్ హాల్ కు ఉమ్మడి జిల్లాలో సంఘం బలోపేతానికి కృషి చేసిన మాటూరి రామచంద్రరావు పేర్లను ఖరారు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలు, ఉమ్మడి పౌర స్మృతికి వ్యతిరేకంగా నిర్వహించిన ఉద్యమాలు, మల్ల యోధులకు మద్దతుగా పోరాటాల్లో వేదిక భాగస్వామ్యం అయినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ దేశ ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుదామని తాము నిర్ణయించిన వెంటనే తాము ఆశించిన దానికన్నా ఎక్కువ స్పందన వచ్చిందన్నారు. నాటి ఉద్యమ స్ఫూర్తితో ఆర్థిక సహాయ సహకారాలు లభించాయని తెలిపారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు 22 మందితో సన్నాహక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నాటి ఉద్యమ స్ఫూర్తిని మననం చేసుకుంటూ... సమాజ, దేశ ప్రయోజనాల కోసం నేడు ఏమి చేయగలమనే దిశగా సాగే ...ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులకు ఈ సమ్మేళనం కో- కన్వీనర్ రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. ముందుగా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి ఎస్ డీ జావీద్ ప్రెస్ మీట్ లోని వక్తలను వేదికకు పరిచయం చేశారు.

# త్వరలోనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు

**- ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు**
**సీనియారిటీ ప్రాధాన్యతతో జర్నలిస్టులకు సభ్యత్వం**
**- కోలాహాలం నడుమ జర్నలిస్టులకు సభ్యత్వాలు**



ఖమ్మం, బ్యూరో (న్యూస్ తెలంగాణ) నవంబర్ 20 :

ఇళ్ల స్థలాల కోసం గత రెండు దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న ఖమ్మం జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు వస్తాయని 'స్తంభాద్రి జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, ఖమ్మం తీపికబురు అందించింది. బుధవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సీనియారిటీ ప్రాధాన్యతతో జర్నలిస్టులకు హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా హౌసింగ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు కనకం సైదులు, బొల్లం శ్రీనివాస్ లు మాట్లాడుతూ... 'స్తంభాద్రి జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ నియమ నిబంధనల మేరకు త్వరలోనే వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుత అక్రిడిటేషన్ తో పాటు గత సీనియారిటీని పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. జర్నలిస్టులు ఐక్యమత్యంతో త్వరగా ఇళ్ల స్థలాలు పొందాలని జర్నలిస్ట్ యూనియన్లు అభిప్రాయబడ్డాయి. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాంనారాయణ, టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు లు మాట్లాడుతూ... జర్నలిస్టులు తమ హక్కుల కోసం ఐక్యమత్యంతో పోరాడితేనే సమస్య త్వరగా పరిష్కారం అవుతుందన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో హౌసింగ్ సొసైటీకి మా సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించారు. జర్నలిస్టులు ఎవ్వరూ అపోహలకు పోవద్దని, హౌసింగ్ సొసైటీ నియమ నిబంధనలననుసరించి అర్హత కలిగిన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు న్యాయం జరుగుతుందని అన్నారు. సోషల్ మీడియా వేదికగా జరిగే దుష్ప్రచారాలను నమ్మొద్దని, జర్నలిస్టులు విజ్ఞతతో ఆలోచించి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ సభ్యులు ఏనుగు వెంకటేశ్వరరావు, వెన్నబోయిన సాంబశివరావు, మైసా పాపారావు, బత్తుల వాసు, ఆలస్యం అప్పారావు, మాటేటి వేణుగోపాల్, నర్వనేని వెంకట్రావు, నలజాల వెంకట్రావు, చిర్రా రవి, సత్తుపాటి రామయ్య, సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలో నిర్వహించి తదనంతరం రక్తదాన శిబిరం లో పాల్గొన్న తుమ్మల యుగంధర్



ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) నవంబరు 20

అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి శ్రీశ్రీశ్రీ తాంత్ర రాంప్రసాద్ స్వామి అన్నప్రసాద వితరణ కార్యక్ర మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువ నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ..ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మిక్కిలినేని నరేందర్,పగిడిపల్లి సత్యనారాయణ,నాగండ్ల దీపక్ చౌదరి,సంపేట శ్రీనివాస్,అల్లే సాయి కిరణ్, యలనాటి కోటేశ్వరరావు,నల్లమోతు లక్ష్మయ్య,బెల్లంకొండ వాసు, రఘునాధపాలెం యూత్ కాంగ్రెస్ నాయకుడు పోతనబోయిన నాగరాజు,బొమ్మ ఉదయ్,లక్కీ,పగడాల కిషోర్,మహ్మద్ సమీర్,నరాల నరేష్,నల్లమోతు రవి,అవాజ్ గౌస్,కాంపాటి వెంకన్న,పరీద్ ఖాద్రి, తుపాకుల శ్రీనివాస్,కూరపాటి ఉదయ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## బారసాల కార్యక్రమం లో పాల్గొనీ చిన్నారిని ఆశీర్వదించిన హరినాథ్ బాబు జగదీష్



ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) నవంబరు 20

పాలేరు నియోజకవర్గం ఖమ్మం రురల్ మండలం, పడమట తండా,గ్రామంలో మాజీ సర్పంచ్, మాలోత్ పద్మ -భోజ్య నాయక్ మనవడు బారసాల కార్యక్రమం లో పాల్గొని చిన్నారిని ఆశీర్వాదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మద్ది మల్లారెడ్డి , మార్కెట్ కమిటీ చేర్మన్ హరినాథ్ బాబు , బండి జగదీష్ ,కొప్పుల చంద్రశేఖర్ , తేజవత్ పంతులు నాయక్ , తోట వీరబద్రం , గునిగంటి సురేష్ , బంక వెంకట్ , రాంబాబు, రవి, రాములు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ / 20 / న్యూస్ తెలంగాణ తెలుగు దినపత్రిక యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల తహశీల్దార్ కార్యాలయాన్ని బుధవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేసి కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం రికార్డులను భద్రపరిచిన గదిని పరిశీలించి , స్థానిక తహశీల్దార్ శ్రీకాంత్ రెడ్డిని రికార్డు , కార్యాలయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు స్థానిక తహసిల్దార్ ఆర్ ఐ భద్రయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో : యలమంచి ఉదయ్ కిరణ్



శేరిలింగంపల్లి, నవంబర్20 (న్యూస్ తెలంగాణ):-

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ -మియాపూర్ ప్రధాన కార్యదర్శి మరియు అతని కలిసి బృందం భోకర్ నియోజకవర్గం-ముదే?డ్లో మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం మరియు పోల్ మేనేజ్మెంట్లో పాల్గొన్నానీ కాంగ్రెస్ అధిష్టానం ఆహ్వానం మేరకు 5 రోజులు మహారాష్ట్ర లోని బోకర్ లోని వివిధ పోలింగ్ బూత్స్ సందర్శించి అక్కడ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు మరియు పార్టీ బలోపేతనానికి కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా ప్రతి ఓటరుకు కాంగ్రెస్ పార్టీ పథకాలు,పోలింగ్ ఎలా నిర్వహించాలో బూత్ ఏజెంట్లకు పలు సూచనలు చేశారు.

## బీజేపీ సభ్యత్వాలు 1000 పూర్తీ చేసి బీజేపీ పార్టీ కార్యాలయం లో పాపారావుకి గల్లా సత్యనారాయణ కీ అందజేసిన వెంకటనారాయణ యాదవ్



**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) నవంబరు20**

ఖమ్మం 53వ డివిజన్లో బిజెపి సభ్యత్వాలు 1000 పూర్తి చేసి ఖమ్మంజిల్లాబిజెపిపార్టీకార్యాలయంలో జరిగిన సన్నాహసమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పాపారావు కి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ సమక్షంలో అందజేశారు, జిల్లా అధికార ప్రతినిధి వెంకటనారాయణయాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ 53వ డివిజన్ 142,143,144, 146,147,148 బూత్ లలో ప్రతి ఇంటింటికి వెళ్లి పార్టీ సభ్యత్వాలు పూర్తి చేశామని , వికసిత భారత అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములుగా ఉన్నారని , అభివృద్ధి చెందిన భారత నిర్మాణమే మోదీ లక్ష్యమని, ప్రతి ఒక్కరు కూడా కులమతాలకు అతీతంగా బిజెపి సభ్యత్వాలుపొందరని , ఈ సభ్యత్వాల మహా యజ్ఞంలో బూత్ అధ్యక్షులు డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ డి శ్రీలత ,టీ రవీందర్ దాసరివీరభద్రం, ఉపేంద్ర,ఎమ్ మల్లికార్జున్, ఎస్కే ఆసిఫ్ , ఉన్నారని తెలిపారు,ఈకార్యక్ర ామంలోసన్నే ఉదయ ప్రతాప్,విద్యాసాగర్, సుబ్రహ్మణ్యం, శీలంపాపారావు, అంజయ్య, సరస్వతి,పాల్గొన్నారు,

## కోరుట్ల బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**కోరుట్ల న్యూస్ తెలంగాణ నవంబర్ 2**0: వేములవాడ.నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా కోరుట్ల కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులను కోరుట్ల పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి నిర్బంధించడం జరిగింది ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కి ఇప్పుడు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయకుండా రైతు భరోసా మరియు వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వకుండా సమాజంలో ఏ ఒక్క వర్గానికి కూడా మేలు చేయకుండా మోసం చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రానున్న రోజులలో ప్రజలు ఓటు తో బుద్ధి చెప్తారని తెలియజేశారు వారితో పాటుగా మాజీ సర్పంచులు కేతిరెడ్డి భాస్కర్ రెడ్డీ, వనతడుపుల అంజయ్య, నూతిపెల్లి ముత్తయ్య, చెప్యాల నర్సయ్య, రాజనర్సయ్య,గాడిగోప్పుల గోపాల్, ఫహీమ్,అతిక్, కోరేపు రవి తదితరులు ఉన్నారు

## పలు విద్యాసంస్థలను సందర్శించిన విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి, ఎం ఈ ఓ




**కేసముద్రం,నవంబర్ 20, న్యూస్ తెలంగాణ:** బుధవారం మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ ఆజాద్ చంద్రశేఖర్,కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి కేసముద్రం మండలంలోని పలు విద్యా సంస్థలను సందర్శించడం జరిగిం ది.కేసముద్రం విలేజ్ లోని శ్రీ వివేకవర్ధిని పాఠశాల, కల్వల లోని మోడల్ స్కూల్,ధన్నసరి లోని సెయింట్ జాన్స్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. గత కొన్ని రోజుల క్రితం జరిగిన నేషనల్ అచీవ్మెంట్ సర్వే యొక్క మాక్ టెస్ట్1,2 ల యొక్క ఫలితాలను పరిశీలి ంచి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తగు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓరుగంటి సూర్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ మాలోత్ కవిత




కేసముద్రం,నవంబర్ 20,న్యూస్ తెలంగాణ: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి కి చెందిన ఒరుగంటి సూరయ్య ఇటీవల స్వర్గస్థులవగా సూరయ్య చిత్రపటానికి పూలు సమర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు మహబూబాబాద్ మాజీ ఎంపీ భారాసబిజిల్లాబిఅధ్యక్షులు మాలోత్ కవిత. ఈ పరామర్శలో వారి ంటమహబూబ్ పాషా, ఇనుగుర్తి భారాస నాయకులుదికొండ వెంకన్న గౌడ్,బొబ్బిలి మహేందర్ రెడ్డి,గుండు నాగన్న,మలిశెట్టి రవి,గుంఢ్రపల్లి దేవేందర్,వేముల శ్రీనివాస్,మలిశెట్టి శోభన్,హరిచంద్ నాయక్,మంగ్య నాయక్, మనోజ్ తదితరులు ఉన్నారు.

# జీవో నెంబర్ 16 ను రద్దు చేస్తూ హైకోర్టు సంచలన తీర్పు

## - తెలంగాణ కాంట్రాక్టు ఉద్యోగులకు భారీ షాక్..?



**యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ / 20 / న్యూస్ తెలంగాణ తెలుగు దినపత్రిక**

తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులకు భారీ షాక్ తగిలింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 16 ను కొట్టి వేస్తూ రాష్ట్ర హైకోర్టు మంగళవారం తీర్పు ఇచ్చింది. వారి క్రమబద్ధీకరణ రాజ్యాంగ విరుద్ధమని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో పనిచే స్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేసేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో 16 తీసుకువచ్చింది. ఈ జీవో ద్వారా దాదాపు 8 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం పర్మినెంట్ చేసింది. విద్య , వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్టు ఉద్యోగుల ను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసింది. ప్రభుత్వం తెచ్చిన జీవో 16 తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి తమకు అన్యాయం చేయొద్దని ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ వ్యతిరేకించింది. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైన చర్య అని ఆరోపిస్తూ ఈ జీవోను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. సెక్షన్ 10 ఏ ప్రకారం తీసుకొచ్చిన ఈ జీవోను న్యాయస్థానం చట్టవిరుద్ధమని తేల్చింది. డిగ్రీ , జూనియర్ , పాలిటెక్ని క్ కాలేజీల లెక్చరర్లను క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా క్రమబద్ధీకరణ జరిగిందని , ఇది సుప్రీం కోర్టు తీర్పుకు విరుద్ధమని వాదనలు వినిపించారు. విచారణ అనంతరం , హైకోర్టు జీవోను రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది.

# టాస్కా పోరాట ఫలితంగా వృద్ధుల సంరక్షణ పాలసీ

## -సీనియర్ సిటీజేన్స్ రాష్ట కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



**కోరుట్ల (న్యూస్ తెలంగాణ) నవంబర్ 20:** తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ పోరాట ఫలితంగా కేంద్రప్రభుత్వం వృద్ధుల సంరక్షణ పాలసీనీ రూపొందించడానికి నిర్ణయించినట్లు టాస్కా రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయంలో కేంద్రం వృద్ధుల సంరక్షణ పాలసీ,సంక్షేమ చట్టానికి సవరణలు అనే అంశంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కోరుట్ల డివిజన్ అసోసియేషన్ రూపొందించిన సీనియర్ సిటిజెన్ల చట్టం పుస్తకాలను హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఆరుగురు వృద్ధుల కేసుల్లో కొడుకులకు,కోడళ్లకు కౌన్సెలింగ్ చేసి పరిష్కరించారు.అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తమ టాస్కా రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో 33 జిల్లాల టాస్కా సంఘాల సభ్యులు.తల్లిదండ్రులు,వృద్ధుల సంరక్షణ,సంక్షేమ చట్టానికి కేంద్రం సవరణలు చేయాలని ప్రధాన మంత్రికి లక్షలాది పోస్టు కార్డులు పంపి ఉద్యమ కార్యాచరణ చేపట్టామన్నారు.ఫలితంగా ఈ నెల 16 న కేంద్ర సామాజిక న్యాయ,సాధికారత మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమిత్ యాదవ్ వృద్ధుల సంరక్షణ పాలసీ ని రూపొందించడానికి కేంద్రం నిర్ణయం తీసుకుందని,అలాగే వృద్ధుల సంరక్షణ చట్టానికి సవరణలు చేస్తామని వెల్లడించారన్నారు.జిల్లాలో కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి ఆర్డీవోలు మధుసూదన్,జీవాకర్ రెడ్డి,శ్రీనివాస్ లు వృద్ధుల నిరాదరణ కేసులను సత్వరం పరిష్కరిస్తూ రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిచారని వివరించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్ ,కోశాధికారి ఎన్.లక్ష్మీ నారాయణ, రాజేశ్వర్,,గంగారాం,,డివిజన్,మండల,గ్రామ శాఖల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**కేసముద్రం,నవంబర్ 20,న్యూస్ తెలంగాణ:** బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కేసముద్రం మండల లోని ఉప్పరపల్లి,కేసముద్రం విలేజ్( కోరుకొండ పల్లి క్రాస్), కల్వల వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి,సెంటర్లో ఉన్నటువంటి అరైవల్ రిజిస్టర్,మైచర్ మిషన్ క్యాలిఫర్స్,సెంటర్లో ధాన్యం పోసుకున్న రైతుల యొక్క,తేమ శాతం,తనిఖీ చేశారు, అదేవిధంగా హస్కర్ ,క్యాలిఫర్ మెషిన్లతో,సన్న వడ్లు, దొడ్డు వడ్లు గుర్తించే విధానాన్ని స్వయంగా పరిశీలించారు.సొసైటీ సెంటర్లో ఉన్న మౌలిక సదుపాయాల మీద సొసైటీ సీఈవో లకు పలు సూచనలు చేశారు,ప్రతి సెంటర్ కు కావలసిన టార్పాలిన్ సీట్లు,ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సన్న ధాన్యం,దొడ్డు ధాన్యానికి వేరు వేరుగా సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రతి సెంటర్ ఇన్చార్జులు ప్రతిరోజు రైతుల వారిగా సెంటర్లో ఉన్నటువంటి, వరి కుప్పలకు తేమశాతాన్ని పరిశీలించి,అరైవల్ రిజిస్టర్లో నమోదు చేయాలని,వ్యవసాయ విస్తరణ అధికారి ప్రతిరోజు మైచ్చర్ వచ్చినటువంటి ధాన్యానికి,ఎఫ్ ఏ క్యూ అయిన పిదప, రైతులకు టోకెన్ జారీ చేయాలని సూచించారు.ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారులు సొసైటీ సీఈఓ లు ప్రతిరోజు ప్రతి సెంటర్ ను విజిట్ చేయాలని,టోకెన్ ఇచ్చిన ధాన్యానికి ఎప్పటికప్పుడు కాంటాలు నిర్వహించి, టాకింగ్ చేసిన మిల్లులకు తరలించాలని సూచించారు. నిబంధనలు పాటించని సెంటర్ ఇన్చార్జిలు, అధికారుల మీద చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులు వారు పండించిన ధాన్యానికి వారి పంట క్షేత్రాలలోనే శు భ్రపరుచుకుని మట్టి పెల్లలు, తాలు లేకుండా, తేమ శాతం 17 లోపు ఉండేటట్టుగా చూసుకొని సెంటర్ కు తీసుకొచ్చి ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, ఆర్ ఐ కృష్ణ ప్రసాద్,డిప్యూటీ తాసిల్దార్ కేసముద్రం ఎర్రయ్య,కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న, సొసైటీ సీఈవోలు గోపాల మల్లారెడ్డి,ఎస్ వెంకటాచలం,ఎం పి ఓ, ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణా అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, సెంటర్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## తెలంగాణకు రెండో రాజధానిగా

# వరంగల్ నగరం...?

**- ప్రస్తుతం తెలంగాణలో హైదరాబాద్ తర్వాత వరంగల్ పెద్దది**

**- విమానాశ్రయానికి 253 ఎకరాల భూసేకరణకు రూ. 205 కోట్లు విడుదల చేసిన రేవంత్ సర్కార్**

**- వరంగల్ కాజీపేట హన్మకొండ పరిధిలో 181 రెవెన్యూ గ్రామాలను కలిపి మొత్తం 1805 చదరపు కిలోమీటర్ల మాస్టర్ ప్లాన్**



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ / 20 / న్యూస్ తెలంగాణ తెలుగు దినపత్రిక

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ఇప్పటికే కోటి జనాభా దాటింది. నగరంవేగంగా విస్తరిస్తుండటం తోపాటుగా జనాభా పెరుగుదలో గణనీయమైన వృద్ధిని సాధించింది. తెలంగాణకు రెండో రాజధాని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఎప్పట్నుంచో ప్రతిపాదన ఉంది. రెండో రాజధాని ప్రస్తావన వచ్చినప్పుడల్లా వరంగల్ నగరం తెరపైకి వస్తుంది. ప్రస్తుతం తెలంగాణలో హైదరాబాద్ తర్వాత పెద్ద నగరంగా వరంగల్ ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి రెండో రాజధానిగా వరంగల్ నగరాన్ని ఏర్పాటు చేసేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్‌కు సంబంధించి ప్రభుత్వ పరంగా రెండు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇందులో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కుడా 2041 మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం లభించింది. మామునూరు విమానాశ్రయానికి అవసరమైన అదనపు భూ సేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ రేవంత్ సర్కార్ ఉత్తర్వులు ఇచ్చింది. బృహత్ ప్రణాళికకు సంబంధించి పురపాలక , పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ జీవో జారీ చేశారు. దీనిపై నిన్న జరిగిన వరంగల్ సభలో సీఎం కూడా ప్రస్తావించారు. దీని కోసం మాస్టర్ ప్లాన్ రెడీ చేసారు...వరంగల్ , కాజీపేట , హనుమకొండ , అలాగే ఈ మూడింటి సమీపాన ఉన్న 181 రెవెన్యూ గ్రామాలలో కలిపి మొత్తం 1,805 చదరపు కిలోమీటర్లు ఈ మాస్టర్ ప్లాన్ పరిధిగా నిర్ణయించారు. ఇందులో భాగంగా భూవినియోగ జోన్లను గుర్తించారు. దీంతో 'కుడా' పరిధిలో భవననిర్మాణాలకు అడ్డంకులు తొలగనున్నాయి. ప్రాంతీయ , బాహ్యవలయ , అంతర్ వలయ , అనుసంధాన రోడ్ల నిర్మాణాలు వేగంగా జరిగేందుకు అవకాశం ఏర్పడింది. చెరువులు , నాలాల పునరుద్ధరణ పనులు వేగవంతం కానున్నాయి. భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ ఏర్పాటుకు మార్గం సుగమంకానుంది. 2018 లోనే మాస్టర్ ప్లాన్ వాస్తవానికి డ్రాఫ్ట్ మాస్టర్‌ప్లాన్ గుర్తింపునకు తొలుత 2018లోనే నోటిఫికేషన్ జారీచేశారు. ఆయా జిల్లాల కలెక్టర్లు , కుడా ఛైర్మన్ , వైస్ ఛైర్మన్ , ఇతర అధికారులు సమీక్షలు నిర్వహించిన అనంతరం ప్రతిపాదనలు రూపొందించి 2020లో ప్రభుత్వ ఆమోదానికి పంపారు. అయితే అప్పటి ప్రజాప్రతినిధుల ఒత్తిళ్ల కారణంగా అవాంతరాలు ఎదురయ్యాయి. వాటిని అధిగమించేందుకు పలు విడతలుగా సమావేశాలు నిర్వహించినా ఫలితం లేక పోయింది. వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయ అభివృద్ధికి చేపట్టనున్న పనులలో మరో ముందడుగు పడింది. విమానాశ్రయానికి అదనంగా అవసరమైన 253 ఎకరాల భూసేక రణకు రూ.205 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.

వ్యవసాయ కార్మికులకు12000 వేల జీవనభృతి, అమలు చేయాలి

....అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి రామకృష్ణ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన 12000 వేల రూపాయల జీవనభృతి హామీ ని అమలు పరచాలని ఏ ఐ పీ కే యం ఎస్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ప్రభుత్వాన్ని,డిమాండ్ చేశారు. అందు పోరాడుదాం అని, ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని , రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. బుధవారం సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు, రోజు రోజు భూములు కోల్పోయి రైతులు వ్యవసాయం కార్మికులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు దేశంలో 80 లక్షల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారని అన్నారు. రెక్క ఆడితే డొక్కా ఆడని వ్యవసాయ కార్మికులను ఓటు బ్యాంక్ గా వాడుకుంటున్నారు తప్ప వీరి సంక్షేమం గురించి పట్టించుకున్న పరిస్థితి లేదు అని అన్నాను,నవంబర్ 20 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ కార్మికులతో కలిసి గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి మండల కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించాలని, డిశంబర్ 02న, కరెక్టరేట్ ల ముట్టడిని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా, డివిజన్, మండల నాయకులు దామోదర్. కిశోర్, రమేష్, . బాల్ రెడ్డి,. కిశోర్, ఎర్రన్న, అశిష్,అనిస్, తదితరులు పాల్గొన్నారు.

## గోనూరు యాదగిరి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి

### నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు తన ధ్యేయం



న్యూస్ తెలంగాణ ఉమ్మడి పాలమూరు:

ఈనెల 13న గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన వనపర్తి పట్టణవాసి గోనూరు యాదగిరి కుటుంబ సభ్యులను బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు హైదరాబాదులోని పెళ్లిళ్ళో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న యాదగిరి ఉన్నట్టుండి ఆకస్మికంగా కుప్పకూలి పోయారు కుటుంబ సభ్యులు యాదగిరిని ఆసుపత్రికి తరలించగా పరీక్షలు నిర్వహించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు వివరించారు మృతికి గల కారణాలను తెలుసుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు కార్యక్రమంలో గోనూరు రమేష్, గోనూరు రాజు, లక్కాకుల సతీష్, రమేష్,సత్యశీలా రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన 8 వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్ .



ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) నవంబరు20

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఖమ్మం కార్పొరేషన్, 8 వ డివిజన్ లో అనారోగ్యంతో బాధపడుతు చీకత్స పొందిన లబ్ధిదారులు ,ఖాజా మియాకు 36.000వేల రూపాయలు,మరియు కందిమల్ల నిర్మలకు 60.000 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజురైనా చెక్కులు,స్థానిక డివిజన్ కార్పొరేటర్ సైదులు నాయక్ వారి చేతుల మీదుగా చెక్కులు అందచేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అనారోగ్యం వైద్య ఖర్చులు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందటం చాలా సంతోషకరమన్నారు.తద్వారా మెరుగైన వైద్యం అందించ బడుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వంచే సిఎం ఆర్ ఎఫ్ ఫండ్, నిరుపేదలు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోపాటు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో జరిగే యాదవ వన సమారాధన కార్యక్రమం ను జయప్రదం చేయండి

**ప్రచార జాత వాహన ప్రారంభం కార్యక్రమంలో జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు**



ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) నవంబరు20

ఈనెల 24 ఆదివారం చెరుకూరు గార్డెన్స్ ఖమ్మంలో యాదవ్ వన సమారాధన కార్యక్రమం నిర్వహించబడుతుందని , ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ , జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య , యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు . యాదవ వన సమారాధన కార్యక్రమం ను గ్రామాలలో, పట్టణాలలో ప్రచారం చేయుట కొరకు , యాదవులను చైతన్యం చేసి ఆహ్వానించడం కొరకు బుధవారం నాడు ఖమ్మంలో ప్రచార ఆటోలు , జీపులను ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఉన్నత , పేద వర్గాలు అనే తేడా లేకుండా ప్రతి యాదవ కుటుంబం మేమంతా యాదవులం అనే సంకల్పంతో సహాపంక్తి భోజనం చేయడమే కార్తీక మాసం యాదవ వనభోజన ప్రధాన ఉద్దేశమని , ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ , జిల్లా , రాష్ట్ర , జాతీయ అఖిలభారత యాదవ మహాసభ నాయకులు పాల్గొంటారని అన్నారు . కావున రాజకీయాలకతీతంగా, వర్గాలకతీతంగా ప్రతి యాదవ కుటుంబం తో పాల్గొన వలసిందిగా విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో చేతులు నాగేశ్వరరావు , మొరిమేకల కోటయ్య , తెల్లబోయిన రమణ , కనక బండి విజయలక్ష్మి , పొదిల భూపతి , బండారు ప్రభాకర్ , నన్నే బోయిన పద్మ ,రాగం ప్రభాకర్ , కన్నెబోయిన రవి , మేడుదుల మల్లేష్ , ఫంకు మురళి తదితరులు పాల్గొన్నారు

## దిగ్విజయంగా రెండు సంవత్సరాలు పూర్తి

**- ప్రపంచ వ్యాప్తంగా యూ ఎం టి, యూ బి ఐ టి సంబరాలు**

**- ఐదు లక్షల మొక్కలు నాటిన యూబిట్ సభ్యులు**




కోరుట్ల (న్యూస్ తెలంగాణ) నవంబర్20: ప్రపంచ వ్యాప్తంగా యూఎం టి యూ బి ఐ టి సంస్థ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మొక్కలు నాటడం పేదవారికి ఆర్థిక అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.యునిటీ మెటా టోకెన్స్ క్రిప్టో కరెన్సీ సంస్థ అధినేత బ్రిజ్ మోహన్ సింగ్ ఆదేశాల మేరకు,కటుకం మురళి ఆధ్వర్యంలో పట్టణంలోని నిరుపేదలకు దుప్పట్లు, భోజనం ప్యాకెట్లు, నీళ్ల బాటిల్ లు అందజేశారు. కోరుట్ల పట్టణంలో యూ సభ్యుల ఆధ్వర్యంలో పేదలకు, భిక్షాటన చేసే వారికి ఆహారాన్ని,చద్దర్లు,బ్లాంకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హనుమండ్ల శివ గణేష్,కైరంకొండ రాజగంగాధర్,అందే రమేష్, గోనె శ్రీహరి,ఊటుపల్లి రవి, అబుజ ప్రసాద్,చేన్న విద్యాసాగర్, కటుకం ప్రభాకర్, మిట్టపల్లి మహేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హైదరాబాద్ లో జరుగు మాలల సింహ గర్జన సభ విజయవంతం చేయాలి

**- వనపర్తిలో మాల ఉద్యోగులు**

న్యూస్ తెలంగాణ ఉమ్మడి పాలమూరు:

డిసెంబర్ 1 న జరిగే మాలల సింహ గర్జన విజయవంతం చెయ్యాలి అన్నారు మాలలు అంటే మంచికి విరాత్వానికి మేద సంపతకి ప్రతీక అలాంటి మాలల మహోన్నతమైనా చరిత్ర జరుగుతున్న అన్యాన్ని అరాచకాలని అలాగె మాలల పై చెస్తున్న విమర్శలు మాలలు అంటే గిట్టని వాళ్ళు అసూయతో రగిలేవాళ్ళు ఈ రాష్టంలో మాలల జనాభా తక్కువ ఉంది మాలల ఐఖ్యత లేదని దుష్ప్రచారం చెసి మాలల కు దక్కకుండా చెసి అణిచివేయాలని చూస్తున్నారు ఇది మన మాలల అశ్విత్వని కి ఉనికి ప్రమాదం వాటిల్లుతుంది కావున 1 మాలల సింహ గర్జన కు జయప్రదం చెయాలి మాలల ఐక్యాత ను కాపడాలి మాలలు ఎకమై కార్యక్రమం జయప్రదం చెయాలి కోరారు ఈ కార్యక్రమంలో ఐటిఐ రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఆవుల కురుమూర్తి. ఆర్టీసీ రిటైర్డ్ ఎడిసి ఎం బాలస్వామి. రిటైర్డ్ ఉపాధ్యాయుడు కోడే. వెంకటస్వామి కంటి నిరంజన్ బండారు శీను. జె. వెంకటస్వామి చిన్న రంగస్వామి నాగన్న. రాంబాబు సురేందర్ క శివ తదితరులు పాల్గొన్నారు



## సైడ్ డ్రైనేజీ నీ పర్యవేక్షించి శుభ్రం చేయించి

**- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియ జేసిన కార్పొరేటర్ చామకూరి**

ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) నవంబరు20



బుదవారం 19వ డివిజన్ సిపిఐ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్ లోని సైడ్ డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేయించడం జరిగినది.మరియు ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ జవాన్ నాగరాజు, పాషా, బాల, శివరాం, నాగేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ పిల్లల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న కల్వల ఆదర్శ పాఠశాల విద్యార్థులు





**కేసముద్రం,నవంబర్ 20,న్యూస్ తెలంగాణ:** మహబూబాబాద్ జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు నేడు అన్ని పాఠశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞను ఆదర్శ కళాశాల కల్వల నందు బుధవారం ప్రిన్సిపాల్ నవీన్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ నిర్వహించారు.బాలల విద్య ఆరోగ్య భద్రత బాలల పై అత్యాచారాలు శ్రమ వివక్ష హింసకు వ్యతిరేకంగా విద్యార్థులు నిలబడాలని సమాజంలో ప్రతి బిడ్డకు సమాన అవకాశాలు కల్పించే సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని, ఇంటర్నెట్ మాధ్యమాన్ని వ్యక్తిగత సామాజిక వికాసానికి మాత్రమే ఉపయోగించాలి అశ్లీల సభ్యకరమైన విషయాలు దూరంగా ఉంటూ ఉంటాను అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ లలిత, ఉపాధ్యాయ బృందం దుర్గాప్రసాద్,రమేష్, నర్సయ్య,చంద్రమోహన్ ,ప్రసాద్,సోమయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముందస్తు అక్రమ అరెస్టులు

**- ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్**



**ఎల్లారెడ్డిపేట/న్యూస్ తెలంగాణ** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ ను బుధవారం వేకువజామున పోలీసులు అరెస్టు చేశారు.వేములవాడ లో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఎక్కడ అడ్డుకుంటారోనన్న భయంతో కాంగ్రెస్ నాయకులు అరెస్టు చేయించారని అన్నారు.విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేయనిది ముఖ్యమంత్రి జిల్లాలో అడుగుపెట్టడం అని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలన నడుస్తుందని విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా విద్యార్థుల చదువులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెలగాటమాడుతున్నారని అన్నారు.అక్రమ అరెస్టులతో తమ పోరాటాన్ని ఆపలేరని ఏపీ విపి రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ అన్నారు.అక్రమ అరెస్టు లే ఇందిరమ్మ రాజ్యమా అని ఎగ్దేవ చేశారు.రాష్ట్రంలో విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడించడానికి కూడా వెనుకాడబోమని అన్నారు.

# పాడి పశువులలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహణ

**ముఖ్య అతిథులుగా హాజరైన పశు వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్**




**కేసముద్రం,నవంబర్ 20,న్యూస్ తెలంగాణ**: పశు గణాభివృద్ధి, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి పశువులలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటుబుధవారం కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ , పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి పశువులలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం,దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంనకు స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ విజయకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరంనకు స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ విజయకుమార్, ఇనుగుర్తి పశువైద్య అధికారి డాక్టర్ రవీందర్,వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని ఈ శిబిరంలో 136 పశువులు రాగా 69ఎదుకు రాని పశువులు 53దూడలకు నట్టల నివారణ మందులు 8 గెదలకు కృత్రిమ గర్భధారణ 4గేదలకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారని అన్నారు.ఈ శిబిరంలో,గోపాలమిత్ర ఏరియా సూపర్వైజర్ కె రఘువీర్ , గోపాలమిత్రులు ఎస్. సుధాకర్, ఎస్.కె సుభాని,గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని అన్నారు.

# ధరణి మీసేవ దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి

**- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి**

**- రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలి**

**- సంబంధిత అధికారులు సమయపాలన పాటించని వారిపై చర్యలు జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ / 20 / న్యూస్ తెలంగాణ తెలుగు దినపత్రిక**

ధరణి , మీసేవ దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి.రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. బుధవారం రోజు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని , భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను , యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు , సిబ్బంది సమయపాలన పాటించాలని , పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ధరణి పై ఉన్న సమస్యలను మండల తహసిల్దార్ తో సమీక్షించారు. ధరణి , మీ సేవలో ఎల్ఆర్ఎస్ లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఆదాయం , కుల ధ్రువీకరణ , కల్యాణ లక్ష్మీ , షాది ముబారక్ వంటి ధృవపత్రాలు పెండింగ్ లేకుండా ప్రజలకు సకాలంలో అందజేయాలన్నారు. అనంతరం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు చదువు పై ఆసక్తి పెంపొదించుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గణితం సబ్జెక్టు పై విద్యార్థిని ప్రశ్నించగా విద్యార్థి మనోజ్ సరైన సమాధానం చెప్పడం పట్ల కలెక్టర్ అభినందించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్పష్టంగా , అర్థం అయ్యేలా కలెక్టర్ బోధించడం జరిగింది. చదువులో వెనుకబాటు ఉన్న పిల్లల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. డిజిటల్ తరగతులు బాగా ఉన్నాయని విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పై ఒత్తిడి లేకుండా విద్యనభ్యసించాలన్నారు. జిల్లాలో ప్రతిరోజు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. అనంతరం యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులను ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఎట్టిపరిస్థితుల్లో కూడా ఏ ఒక్క రైతు నష్ట పోకుండా దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయొద్దని , ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని అన్నారు. రైతులు తెచ్చిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు అందేలా చూడాలని సంబంధిత అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ అధికారులతో టెలిఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్

**- వసతి గృహములు రెసిడెన్షియల్ పాఠశాలలను ఈ వారం నుండి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తాం**

**- వసతిగృహాలలో రెసిడెన్షియల్ పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రత పాటించాలి**

**- సంక్షేమ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



బుధవారం రోజు ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ సంక్షేమ అధికారులతో టెలిఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఇందులో కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రకముల వసతి గృహములను , రెసిడెన్సియల్ పాఠశాలలను ఈ వారం నుండి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. కావున జిల్లాలోని అందరు సంక్షేమ అధికారులు తమ తమ వసతి గృహాలలో మరియు రెసిడెన్సియల్ పాఠశాలలో పచ్చదనం , పరిసరాల పరిశుభ్రత మరియు కిచెన్ గార్డెన్లను పెంపొందించాలని ఆదేశించారు. ఈ సంవత్సరం జిల్లాలో 10 వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాదించాలని అందుకు అనుగుణంగా ప్రణాలికలు రూపొందించాలని ఆదేశించారు. వసతి గృహ సంక్షేమాదికారులు ఇన్చార్జిల నెపంలో తమ భాద్యతలను తప్పించుకోలేరని ఆగ్రహం వ్యక్తం చేసారు. మనసు పెట్టి పనిచేయాలని పేద విద్యార్థుల కోసం , వారి అభ్యున్నతి కోసం పాటుపడాలని కోరారు. అలాగే ఆహార నాణ్యత విషయంలో కాని పెంచిన చార్జీల ప్రకారం మెనూ అందించడంలో కాని ఎటువంటి లోపాలు ఉండకూడదని హెచ్చరించారు. ఆహార పదార్థాల నాణ్యత విషయములో జాగ్రతగా క్రింది పనివారికి వదిలేయకూడదని సూచించారు. వసతి గృహం నిర్వాహణను తమ సొంత ఇంటి నిర్వహణలాగ శ్రద్దగా నిర్వహించాలని , విద్యార్థుల రూములను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తూ పక్కబట్టలు కూడా పరిశుబ్రంగా ఉండేలా చూడాలని చెప్పారు. ఈ వారంలో వసతి గృహాలలో రాత్రి నిద్రచేస్తానని అలాగే అందరు ప్రత్యేక అధికారులతో అకస్మాతుగా చేయిస్తానని అట్టి సమయంలో పై విషయాలపై సమగ్రమైన దృష్టి సారిస్తామని చెప్పారు. ఇట్టి టెలిఫోన్ కాన్ఫరెన్సులో జిల్లా సంక్షేమ శాఖాధికారులు , రెసిడెన్సియల్ పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్లు అందరు పాల్గొన్న వారి వారి శాఖల ద్వార తీసుకుంటున్న చర్యలగురించి జిల్లా కలెక్టర్ కి వివరించారు. అలాగే జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను పాటిస్తామని తెలుపడం జరిగింది.

# వ్యవసాయం చేసుకొని బతికే గిరిజనుల భూముల జోలికొస్తే రేవంత్ రెడ్డి ఖబర్దార్

**నవంబర్ 20 న్యూస్ తెలంగాణ ప్రతినిధి**



కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ నాయక్. ఫార్మా కంపెనీ పేర్లతో అగ్రవర్ణ భూములను పక్కనపెట్టి అమాయక ప్రజల భూములను లాక్కోవాలని చూస్తున్న రేవంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో కడ్తాల్ నుండి లగచర్లకు బయలుదేరిన గిరిజన నాయకులు

లగచర్లలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు కల్వకుర్తి నియోజకవర్గం నుండి కడ్తాల్, ఆమనగల్, మాడుగుల, తలకొండపల్లి మండలాల నుండి మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన నాయకులు లగచర్లకు బయలుదేరారు. అల్లుడి స్వలాభం కోసం అమాయకపు గిరిజనుల నుండి భూములు లాక్కోవడానికి గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి అనేక రకాల ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ మానుకొని గిరిజనుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్యాయం జరుగుతున్న గిరిజనులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మొన్న లగచర్లలో ఎస్టీ కమిషనర్ బృందం పర్యటిస్తే వారిని కల్వకుండా పోలీసులు అడ్డుకున్నారని, అన్యాయం పై ప్రశ్నిస్తే అమాయకపు గిరిజనులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. లగచర్లలో గిరిజనులపై జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్రస్థాయి గిరిజన మంత్రులు, నాయకులు, గిరిజన సంఘాలు స్పందించాలని కోరారు. రేవంత్ సర్కార్ గిరిజనులపై ఇదే రకమైన ధోరణి కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా రోజుకొక విధంగా నిరసనలు దీక్షలు చేపడతామని హెచ్చరించారు. లగచర్లలో గిరిజనులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకునేందుకు ఈరోజు వారిని కలవడానికి కడ్తాల్ నుండి గిరిజన నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మాడుగులు మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్, ఆమనగల్ మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్, మాజీ ఎంపిటిసి నాగులు, మాజీ ఎంపిటిసి లచ్చిరా నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్లు తులసి రామ్ నాయక్ లోకేష్ నాయక్ హరిచంద్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ రమణ, శారద పాండు, మాజీ డైరెక్టర్ రమేష్, మాజీ వార్డు సభ్యులు సౌజన్య రాజు నాయక్, శ్రీను నాయక్ అంజి నాయక్ మోతిలాల్ నాయక్ శ్రీను నాయక్ జగన్ సక్రు నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

**- ప్రభుత్వాలు మారినా విద్యార్థుల జీవితాలు మారటం లేదు**
**- ఈరోజు నారాయణఖేడ్ లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన దొడ్డి కొమరయ్య విగ్రహం వద్ద నల్ల బ్యాచ్ లతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది**
**- ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సిహెచ్ అశోక్**




కంగ్టి ప్రతినిధి న్యూస్ తెలంగాణ నవంబర్ 20

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులు చదువుకునేదెట్లని, రాష్ట్ర సర్కార్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతూ విద్యార్థుల పట్ల వివక్షతను చూపుతుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సిహెచ్ అశోక్ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావటానికి విద్యార్థుల పోరాటం వారి తల్లిదండ్రుల సహకారం ఉందన్న విషయం సిఎం రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజురీయింబర్స్మెంట్ నిధులు రూ. 7650 వేల కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 14 లక్షల మంది విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇతర వృత్తివిద్య కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలలో డబ్బులు కట్టి టి.సి ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోలేక ఉన్నత చదువులను మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని, దీనితో విద్యార్థులు తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయటంలో నిర్లక్ష్యం వహిస్తుందని మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు ఒకే సారి విడుదల చేస్తామని చెప్పిన ఆనాటి పిసిసి అధ్యక్షుడు, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయటంలో నిర్లక్ష్యం చేయటం సిగ్గుచేటని, పాలకులు మారిన విద్యార్థుల జీవితాలు మారటం లేదని, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని, విద్యాశాఖ కూడా తన వద్దే పెట్టుకున్న విద్యాశాఖకి నిధులు కేటాయించి విద్యార్థులకు ఖర్చు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ విద్యార్దుల పట్ల వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెండింగ్ ఫీజులను విడుదల చేయకుండా పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను మొత్తం విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి నిఖిల్ మరియు రాకేష్ తిరుపతి కార్తీక్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు

# బీ ఆర్ ఎస్ అగ్ర నేత తన్నీరు హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయండి

## ి ఖమ్మం నగర బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు పగడాల నాగరాజు పిలుపు

ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) నవంబరు 20

నేడు 21తేదీ మరియు 22తేదిన మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఖమ్మం పర్యటన సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశానుసారం ఖమ్మం నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం అజయ్ కుమార్ నివాసం నందు ఏర్పాటు చేయడం జరిగింది.
నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో హరీష్ రావు ఖమ్మం పర్యటన లో భాగంగా లగచర్ల ఘటనలో అరెస్ట్ అయిన బాధితులకు సంగీభావంగా ర్యాలీ మరియు పత్తి మార్కెట్ నందు రైతులను మద్దతు ప్రకటించాలని పత్తి మార్కెట్ సందర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులను కోరారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,సీనియర్ నాయకులు ఆర్ జె సి కృష్ణ,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ,నాగండ్ల కోటేశ్వరరావు,మక్బుల్,శీలంశెట్టి వీరభద్రం,కూరాకుల వలరాజు,బిక్కసాని జస్వంత్,చిరుమామిళ్ల నాగేశ్వరరావు,పసుమర్తి రాంమోహన్,దనాల శ్రీకాంత్,రుద్రగాని ఉపేందర్, మోతరపు సుధాకర్,మాటేటి నాగేశ్వరరావు,ప్రసన్న కృష్ణ,మెంతుల శ్రీశైలం,మండల అధ్యక్షులు వీరు నాయక్,మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి,అడ్వకేట్ తిరుమలరావు,మేకల సుగుణరావు,పల్లా రాజశేఖర్, పిన్ని కోటేశ్వరరావు,మెంటం రామారావు,రామకృష్ణ,భాస్కర్,మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు,
నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# బిజెపి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం



ఎల్లారెడ్డిపేట/న్యూస్ తెలంగాణ

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.సీనియర్ నాయకులు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గరిపెల్లి ప్రభాకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త బూతులలో గ్రామాలలో పార్టీ పటిష్టం కొరకు సభ్యత నమోదులో అందరూ పాలుపంచుకోవాలని.ఈ యొక్క కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని ప్రతి కార్యకర్త క్రియాశీలక సభ్యత్వం తీసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఇప్పటివరకు ప్రజలు కార్యకర్తలు అందరూ పార్టీ సభ్యత్వం కొరకు మద్దతు తెలిపినందుకు మండల కార్యకర్తల కు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి, జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి,ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంచర్ల పరుశరాములు,ఎస్టి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి నాయక్,జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మతూర్తి శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ నంది నరేష్,జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షులు రాజిరెడ్డి జిల్లా,యువ మోర్చా ఉపాధ్యక్షులు మానుక కుమార్,మండల కార్యదర్శి ఆంజనేయులు,సీనియర్ నాయకులు సంజీవరెడ్డి,బాలా గౌడ్, పరశురాం రెడ్డి,దీటి నరసయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# నంద్యాల జాతీయ రహదారి 167కే బైపాస్ లో నిరుపేద దళిత రైతులకు అన్యాయం జరుగుతుంది

నవంబర్ 20 న్యూస్ తెలంగాణ ప్రతినిధి తాడూర్ రైతన్నలు ఎస్పై గురు స్వామి కి రిప్రెంటేషన్ ఇవ్వడం కల్వకుర్తి నంద్యాల జాతీయ రహదారి 167కే తాడూరు బైపాస్ దళిత భూముల నుంచి రద్దు చేయాలి.దళిత రైతులకు డిపార్ట్మెంట్ పరంగా సహకరించాలి.తాడూరు గ్రామానికి చెందిన దళిత నిరుపేద కుటుంబానికి చెందిన రైతులను నిస్సహాయలాలు భూమి నే ఆధారంగా చేసుకుని జీవితాన్ని కొనసాగించు కొను దళిత రైతులము పచ్చని మా పంట పొలాల పైన నేషనల్ హైవే 167కే భూతము మా జీవితాల్లో చీకటి నింపాలని చూస్తుంది కాబట్టి మాకు భూములు ఎక్కువగా లేవు సంపన్నుల భూములకు ధరలు పెరిగే విధంగా 1,2,3 , లైన్లు చేసి ఎక్కడైతే ప్రశ్నించరో ఎక్కడైతే డబ్బు లేదో అక్కడ తాడూరు ఊర్లో తీసుకోవడానికి అవకాశం ఉన్న రాజకీయనాయకులఅండదండలతో ఈ 4 లైన్ ఎన్నుకున్నారు ఎన్నుకోవడంలో కూడా ఎన్నో మార్పు చేర్పులు జరిగి సంపన్నుల భూములకు రెక్కలు వచ్చే విధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు పెరిగే విధంగా నిరుపేద దళిత భూముల పైకి మళ్లించారని ఇది ఎంతో మంది చేతులు మారడంతో మా భూముల పైకి వచ్చినారు. వ్యవసాయం చేసుకొని కుటుంబాలను పోషించుకుంటున్నామని ఆ భూములు పోతే మా కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకుని చనిపోయే పరిస్థితి




వస్తుందని కాబట్టి మేము భూమి ఇవ్వలేము కాబట్టి డిపార్ట్మెంట్ మాపై కన్నేర చేయకుండా మాకు సహకరించి మా భూములు 167 కే మళ్ళించకుండా రైతులకు సహకరించాలని తాడూరు దళిత రైతులుగామీకువేడుకుంటున్నామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలోతాడూరు దళిత రైతులుచింత సత్తి.ఏనుపోతుల కాశన్నమంచాల మల్లేష్.చింత హనుమంత్.చింతసత్యనారాయణమంచాల శేఖర్. తదితరులు ఉన్నారు.

# జన గణనకు విధిగా సహకరించాలి

**సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల (న్యూస్ తెలంగాణ) నవంబర్ 20: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ కులాల జన గణనకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణ రావు అన్నారు బుధవారం నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జనాభా గనణ కోసం వచ్చిన ఉద్యోగులకు కృష్ణారావు కుటుంబ వివరాలను అందజేశారు రాజకీయ ఉద్యోగాలలో బీసీలకు జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదనిజువ్వాడి కృష్ణారావు అన్నారు

# 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం

**- హాజరైన అదనపు కలెక్టర్ గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జ్ కే. గంగాధర్**



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ / 20 / న్యూస్ తెలంగాణ తెలుగు దినపత్రిక

తేదీ 20 నవంబర్ 2024 బుదవారం రోజు 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం బుధవారం రోజు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జ్ కే. గంగాధర్ హాజరయ్యారు. ముందుగా అదనపు కలెక్టర్ చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ కి శాలువాలతో మెమెంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజ్ఞానం నేర్చుకొని వ్యవస్థను మంచి మార్గంలో పెట్టడానికి పుస్తక పటనానికి ఎక్కువ సమయం కేటాయించాలని అందుకు గ్రంథాలయాలని ఉపయోగించుకోవాలని తెలిపారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గ్రంథాలయాల పాత్ర చాలా గొప్పదని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న సమావేశానికి టీ. మధుసూదన్ రెడ్డి గ్రంథాలయ అధికారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలేశ్వర్ , జంపాల అంజయ్య , అక్కెనపల్లి నరసింహారావు , ఆవుల వినోద్ , సుతారపు వెంకటనారాయణ , అక్కినపల్లి రఘురామారావు , లైబ్రేరియన్ సిహెచ్ రుకోధర్ , టి. యాదగిరి స్వామి , జి. రాజ్యలక్ష్మి , ఉద్యోగులు అనిత , కావ్య , శీను , లక్ష్మమ్మ మరియు పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు.

## సీఎం సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఎల్లారెడ్డిపేట/న్యూస్ తెలంగాణ వేములవాడ పట్టణంలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు ఎల్లారెడ్డిపేట మండలనికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బుధవారం వెళ్లారు.తెలంగాణ రాష్ట్ర ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయడానికి రెండు వేల మందితో ఎల్లారెడ్డిపేట నుండి తరలి వెళ్లడం జరుగుతుందన్నారు 9వ ప్యాకేజీ గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆరు పథకాలు ఆదరణ పై ప్రజలు స్వచ్ఛందంగా కదలిరావడం జరిగిందన్నారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాట రామ్ రెడ్డి డైరెక్టర్లు గంట చిన్న లక్ష్మి షేక్ గౌస్ లింగం గౌడ్ సుధాకర్ గౌడ్, కొండాపురం బాల్ రెడ్డి దేవేందర్ పాల్గొన్నారు..

# ఉమ్మడి జిల్లా ఎస్జీఎఫ్ అండర్ 19 హాకీ జట్టు ఎంపికలు



**ఆర్మూర్ ప్రతినిధి, న్యూస్ తెలంగాణ, నవంబర్ 20 –:** నిజామాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ రవికుమార్ సూచనల మేరకు ఉమ్మడి నిజామాబాద్ మరియు కామారెడ్డి జిల్లాల ఎస్ జి ఎఫ్ అండర్ 19 బాలుర మరియు బాలికల హాకీ జట్టు ఆర్మూర్ మినీ స్టేడియంలో ఎంపిక చేశారు. 35 మంది అమ్మాయిలు 40 మంది అబ్బాయిలు ఎంపిక ప్రక్రియలో పాల్గొనగా మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను 18 మందితో కూడిన తుదిజట్టును ఎంపిక చేయడం జరిగిందని, ఎంపికైన క్రీడాకారులు ఈ నెలాఖరులో నల్గొండ జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 19 టోర్నమెంట్లో పాల్గొంటారని నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియను సడక్ నాగేష్ ఫిజికల్ డైరెక్టర్ తోంపల్లి, దండుగుల చిన్నయ్య ఫిజికల్ డైరెక్టర్ పల్లికొండ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధనపాల్ సదన్ దంత వైద్యులు విచ్చేసి క్రీడలతో పాటు చదువు కూడా ముఖ్యమని, మున్ముందు నీట్ పరీక్షలో ఈ యొక్క సర్టిఫికెట్స్ ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ ట్రెజరర్ పింజ సురేందర్, కత్తి శీను, గంగాధర్, సంతోష్ రెడ్డి, మీనా పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ ను సందర్శించిన యువ నేత డాక్టర్ తుమ్మల యుగంధర్ .





**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) నవంబరు20** ఈ సందర్భంగా గత కొన్నేళ్లుగా పడావు పడివున్న కూరగాయల రిఫైనరీ ఛాంబర్ ను పరిశీలించి తక్షణమే స్పందించి అక్కడిక్కడే టెక్నీషియన్స్ తో మాట్లాడి రెండు రోజుల్లో రిపేరు చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.కొంతమంది వ్యాపారస్తులు పార్కింగ్ సమస్యలను యుగంధర్ దృష్టికి తీసుకురాగా రైతులకు ట్రాపిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని మార్కెట్ కార్యదర్శికి సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి,ఆంజనేయులు తదితర అధికారులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగేపల్లిలో హైమాక్స్ లైటింగ్స్ ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**న్యూస్ తెలంగాణ,రామగిరి** రామగిరి మండల ప్రజా పరిషత్ నిధులతో హైమక్స్ లైటింగ్స్ ని తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బుధవారం రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామ ఎస్సీ కాలనీ లో ఏర్పరిచిన హైమక్స్ లైట్స్ ని నాగేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగేపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల సదయ్య మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగేపల్లి మాజీ ఉప సర్పంచ్ వేగోలపు శ్రీనివాస్,వేగొలపు రవి, వేగోలపు సంతోష్, నాడెం శ్రీనివాస్,పొన్నం తిరుపతి, చిట్టంపల్లి అనిల్,బాద్రపు శ్రీనివాస్, వేగోలపు రాయమల్లు,చిందం మహేందర్,అసం శంకర్, వేగోలపు మోహన్,జెన్న శేఖర్ ,ఉండేటి రాజయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొమిరెడ్డి జ్యోతక్క సేవలు చిరస్మరణీయం కాంగ్రెస్ నాయకులు



**మెట్టుపల్లి (న్యూస్ తెలంగాణ)నవంబర్ 20:** మెట్పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క పెద్ద కర్మ కార్యక్రమంలో భాగంగా వి ఆర్ ఎం గార్డెన్స్ లో వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు.మెట్ పల్లి ప్రాంత ప్రజలకు కొమిరెడ్డి రాములు జ్యోతి అందించిన సేవలు ప్రజలు ఎప్పటికి మర్చిపోరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అందె భవిత రాణి,రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, వెంకట గిరి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,నియోజకవర్గ ఎన్ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, యండి మెహబూబ్ ఖాన్,కల్లెడ గంగాధర్, తోగిటి నాగరాజు,బైండ్ల శ్రీకాంత్,యండి జాఫర్,సింగరపు అశోక్, ముద్దం ప్రశాంత్, యండి మాజీద్,కోరే రాజ్ కుమార్, నల్లూరి సాగర్,అమ్ముల పవన్,యండి సమీర్ సర్కార్,కనుక దినేష్, దాస్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓజేటి సెంటర్లను సందర్శించిన ప్రిన్సిపాల్ రామిరెడ్డి

**నవంబర్ 20 న్యూస్ తెలంగాణ ప్రతినిధి**

కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన వొకేషనల్ విద్యార్థులు ఆన్ జాబు ట్రెనింగ్ ఓ.జే.టి. లో భాగంగా వివిధ ఓజేటి సెంటర్లలో ట్రైనింగ్ పొందుతున్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి సందర్శించడం జరిగింది.సీనియర్ లెక్చరర్స్ రమాకాంత్ ,శ్రీనివాస్ రెడ్డి పర్యావేక్షణలో విద్యార్థుల యొక్క పనితనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల వొకేషనల్ విద్యార్థులు చదువుతో పాటుగా చక్కటి క్రమశిక్షణతో ఆన్ జాబ్ ట్రైనింగ్ లో మంచి ప్రతిభను కనబరుస్తు వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. ఓ. జే.టి. సెంటర్లను సందర్శించిన వారిలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణయ్య, లైబ్రేరియన్ లక్ష్మీ కాంత్ సాగర్, సదానందం గౌడ్ మరియు విద్యార్థులు



సయ్యద్ కలీం,ప్రభుకుమార్,ఉమామహేశ్వర్, హేమంత్ రెడ్డి,ముజాఫర్, జానీ బాబా మొదలైన వారు పాల్గొన్నారు.

# వేములవాడ నియోజకవర్గం పై సీఎం వరాల జల్లు

- **ఘన స్వాగతం పలికిన మంత్రులు ఎమ్మెల్యేలు**
- **ముందుగా కోడే మొక్కులు చెల్లించుకుని రాజన్న దర్శనం**
- **పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు శ్రీకారం**



**వేములవాడ నియోజకవర్గం నవంబర్ 20 న్యూస్ తెలంగాణ**

ముఖ్యమంత్రి హెూదాలో తోలిసారి జిల్లాకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని బుధవారం దర్శించుకున్నారు. సీఎం వేములవాడ పర్యటనలో భాగంగా ఉదయం 10:55 గంటలకు గుడి చెరువు కట్టపైన ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లతో కలిసి చేరుకున్న సీఎంకు హెలిప్యాడ్ వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్యే లు మేడిపల్లి సత్యం, కవంపల్లి సత్యనారాయణ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్, డిజిపి జితేందర్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం దర్శనంలో భాగంగా ఆలయ ప్రాంగణంలోనికి చేరుకున్న ఆయనకు ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సీఎం రేవంత్ రూ. 76కోట్లతో చేపట్టనున్న ధర్మగుండంతో పాటు ఆలయ విస్తరణ పనులకు భూమిపూజ చేసి, అభివృద్ధి ప్రణాళికల డిజైన్ మ్యాప్ లను పరిశీలించి, స్థపతి, ఆర్కిటెక్ట్ లతో చర్చించి పలు సూచనలు చేశారు. అక్కడి నుంచి నేరుగా ఆలయ ప్రధాన ద్వారమైన తూర్పు రాజగోపురం నుండి 11:55 గంటలకు లోపలికి చేరుకున్నారు. ఈ క్రమంలో ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కోడే మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సీఎం ధ్వజ స్తంభానికి మొక్కి 12 గంటలకు ఆలయ గర్భగుడిలోనికి చేరుకుని ముందుగా శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారిని వద్ద పూజలు నిర్వహించి, నందిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తదుపరి ఆలయ అద్దాల మండపం లో ఆలయ అర్చకులు సీఎం కు ఆశీర్వచనం గావించగా దేవాదాయ శాఖ తరఫున కమిషనర్ శ్రీధర్ శాలువాతో సత్కరించారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ పట్టువస్త్రాలు అందజేశారు. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారి చిత్రపటం అందించగా, ఆలయ ఈవో వినోద్ రెడ్డి లడ్డు ప్రసాదాలు అందజేశారు. తదనంతరం బయటకు వచ్చిన సీఎం సభ ప్రాంగణానికి బయలుదేరారు.

**వేములవాడలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శ్రీకారం..**

వేములవాడలో రూ.679 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు. రూ.236 కోట్లతో మిడ్ మానేరు రిజర్వాయర్ భూ నిర్వాసితులకు 4696 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన.. రూ.166 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల పాస్టర్ బ్లాక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన.. రూ.50



కోట్లతో వేములవాడ పట్టణంలో నూలు డిపో నిర్మాణం.. రూ.47 కోట్ల 85 లక్షలతో మూల వాగు నుంచి రాజన్న ఆలయం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన.. రూ.42 కోట్లతో రుద్రంగి మండలంలో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే.. రూ.28 కోట్లతో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభోత్సవం చేశారు. వేములవాడ పట్టణంలో రూ.కోటి 45 లక్షలతో నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనం, రూ.4 కోట్ల 80 లక్షలతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభోత్సవం.. రూ.3 కోట్ల 80 లక్షలతో వేములవాడ పట్టణంలో మురుగు కాల్వ పనులకు శంకుస్థాపన.. వీర్నపల్లిలో కోటి యాభై లక్షలతో పి.హెచ్.సి నిర్మాణం, మేడిపల్లిలో రూ.5 కోట్లతో జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అంతేకాకుండా.. ఎల్లంపల్లి ప్రాజెక్టు భూ సేకరణకు రూ. 5 కోట్ల, కాళేశ్వరం ప్యాకేజీ 9 పనులకు రూ.11 కోట్ల 79 లక్షలు నిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు మాట్లాడారు.

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.......**
**ఇచ్చిన మాటను నెరవేరుస్తున్నాం......**

గత ప్రభుత్వ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి వేములవాడకు వచ్చి ఇచ్చిన మాటని విస్మరిస్తే, ప్రజా ప్రభుత్వం ఏర్పడితే ఆలయ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని ఆనాడు చెప్పిన మాటని నేడు నెరవేరుస్తున్న వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టేజీ 2 ఫేస్ 1 లో మర్రిపెల్లి చెరువు, లచ్చంపేట తండా, రుద్రంగి, కలికోట సూరమ్మ ప్రాజెక్టులకు అండగా ఉంటామని ఇచ్చిన మాట, కాళేశ్వరం ప్యాకేజీ 9లో పేరుకుపోయిన పనులు పూర్తి చేసేందుకు రూ.320 కోట్లతో పనులకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు.రూ.1000 కోట్లకు పైగా నిధులను వేములవాడ పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తు చేశారు. వేములవాడ అభివృద్ధి కోసం ప్రతి శాఖ మంత్రి సంపూర్ణ సహకారం అందించారు. ముఖ్యమంత్రి హామీ మేరకు మిడ్ మానేర్ నిర్వాసితులకు 4969 మందికి రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని, రూ.76 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ పనులు శృంగేరి పీఠ అధిపతుల సూచనల మేరకు నిర్వహిస్తున్నాం అన్నారు. పట్టణ వాసుల చిరకాల కోరిక రోడ్డు విస్తరణ పనులకు రూ.47 కోట్లతో భూమి పూజ చేశామన్నారు.గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పటికీ నూలు డిపో మంజూరు కాలేదని, నేడు ప్రజా ప్రభుత్వంలో చేనేత క్లస్టర్ గా ఉన్న వేములవాడ పట్టణంలో రూ.50 కోట్లతో నూలు డిపో ఏర్పాటు చేస్తున్నామని, గత ప్రభుత్వంలో బతుకమ్మ చీరలకు బకాయి పడ్డ రూ.275 కోట్లలో రూ.203 కోట్లు ప్రభుత్వం చెల్లించిందన్నారు. యువతకు నైపుణ్యాలు అందించేందుకు రుద్రంగి కు రూ.42 కోట్లతో ఏటీసీ సెంటర్ మంజూరైందని, మేడిపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేసి, వేములవాడలో రూ.35 కోట్లతో అన్నదాన సత్ర భవనం మంజూరు చేసినట్లు తెలిపారు.

# ఎవర్ నార్త్ గ్లోబల్ సామర్థ్య కేంద్రం ఏర్పాటుతో వెయ్యి మందికి కొత్తగా ఉద్యోగాలు

### -తెలంగాణ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.





**న్యూస్ తెలంగాణ,హైద్రాబాద్** తెలంగాణలో నూతన ఆవిష్కరణలకు ప్రపంచ గమ్య స్థానంగా హైదరాబాద్ తన స్థానాన్ని సుస్థిర పరుచుకుంటుందని,ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేసారు.హైటెక్ సిటీలోని సత్త్వ నాలెడ్జ్ పార్కులో ఎవర్‌నార్త్ ఆరోగ్య సేవల సంస్థ ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి గ్లోబల్ సామర్ధ కేంద్రాన్ని(జిసిసి) ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. మొదటి దశలో ఎవర్ నార్త్ వెయ్యిమంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తుందని శ్రీధర్ బాబు తెలిపారు.ఈ ఆధునిక కేంద్రం హైదరాబాద్‌లోని నిపుణుల సామర్థ్యాన్ని వినియోగించుకుని ఆరోగ్యరంగంలో ఐటీ వినియోగాన్ని మరింత విస్తృతపరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు.బెంగళూరులోని సిగ్నా హెల్త్ సొల్యూషన్స్ సంస్థ, అంతర్జాతీయ ఆరోగ్య వ్యాపారానికి డేటా, అనలిటిక్స్,లాంటి సాంకేతిక సేవలను అందించే కేంద్రంగా ఎవర్ నార్త్ పనిచేస్తుందని ఆయన వివరించారు.సిగ్నా సంయుక్త భాగస్వామ్యం ద్వారా ఎవర్ నార్త్ 1.9 కోట్ల భారతీయులకు ఆరోగ్య సేవలను అందిస్తోంది. 75,000 మంది ఉద్యోగులు,30కు పైగా దేశాల్లో 18.6 కోట్ల వినియోగదారులతో,ఆరోగ్య సేవల రంగంలో నూతన ఆవిష్కరణలకు, ఇంటెలిజెన్స్‌కు దోహదం చేస్తోందని శ్రీధర్ బాబు వెల్లడించారు.ఎవర్ నార్త్ జిసిసి కేంద్రం 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్య కలాపాలు నిర్వహించడం వల్ల పరోక్షంగా కూడా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని శ్రీధర్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిగ్నా గ్రూప్ ప్రధాన సమాచార అధికారి నోయెల్ ఎడర్,రాష్ట్ర ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ,రాష్ట్ర లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపురం రిజర్వాయర్ పూర్తి నిర్మాణంకై 500 కోట్ల నిధులు కేటాయించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**



**యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ / 20 / న్యూస్ తెలంగాణ తెలుగు దినపత్రిక** బస్వాపురం రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కొరకు రాష్ట్ర ప్రభుత్వం 500 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని , నిర్వాసితులకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు. బుధవారం రోజు జిల్లా కేంద్రంలో రైతు బజార్ దగ్గర రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేయుటకు 500 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని , నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సామూహిక నిరసన దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్వాపూర్ రిజర్వాయర్ ప్రారంభం చేసి 15 సంవత్సరాలు అవుతున్న ఇంకా పూర్తి కాలేదని అన్నారు. బస్వాపూర్ రిజర్వాయర్ పూర్తి నిర్మాణం జరిగితే సాగునీరు , త్రాగునీరుకు జిల్లాకు అందుతుందన్నారు. ఎన్నికల జాబితా ప్రచారానికి రిజర్వాయర్ నిర్మాణం చేశామని ప్రచారాలు చేశారు తప్ప నిర్మాణం పూర్తి చేయలేదన్నారు. రిజర్వాయర్ పూర్తి నిర్మాణం కోసం 500 కోట్లు అవసరం ఉంటే 50 కోట్లు ప్రకటించి ఆర్భాటాలు చేస్తున్నారని వాటితో రిజర్వాయర్ పూర్తి నిర్మాణం ఎట్లా పూర్తి అవుతుందని వారు ప్రశ్నించారు. రిజర్వాయర్ లో ఇండ్లు , భూమి కోల్పోయిన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం వారి బాధలను అర్థం చేసుకొని నష్టపరిహారం ఇవ్వడంలో నిర్లక్ష్యం చూపుతుందని విమర్శించారు. రిజర్వాయర్ లో భూమి , ఇండ్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం పూర్తిస్థాయిలో అందలేదనిన్నారు. రిజర్వాయర్ పూర్తి చేయడంతో గోదావరి జలాలను అందించవచ్చని అన్నారు. ప్రభుత్వం మూసికి 1,50,000 కోట్లు కేటాయించి సుందరీకరణ చేస్తుందని ప్రకటించారు. బస్వాపూర్ రిజర్వాయర్ పూర్తి నిర్మాణం కోసం 500 కోట్లు వెంటనే ప్రభుత్వం కేటాయించి పూర్తి నిర్మాణం చేపట్టాలని , భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందరికీ చెల్లించేటట్లు ప్రభుత్వం కృషి చేయాలని ప్రభుత్వాన్ని వారి డిమాండ్ చేశారు. ఈ సామూహిక నిరసన దీక్షకు బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు , మాటూరి బాలరాజు , కల్లూరి మల్లేశం , దాసరి పాండు , జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ , దయ్యాల నరసింహ , సిరిపంగి స్వామి , బబ్బూరి పోశెట్టి , రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి , డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ , సిపిఎం భువనగిరి మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , బీబీనగర్ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ , ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ , లావుడియా రాజు , సిపిఎం మండల , పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## అర్జీ టూ నూతన జి.ఎం ని మర్యాద పూర్వకంగా కలిసిన సిఐటియు నాయకులు

### -సింగరేణి రక్షణ మనందరి బాధ్యత సీఐటీయు



**న్యూస్ తెలంగాణ,రామగిరి** రామగిరి మండలం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయు ఆధ్వర్యంలో ఆర్జీ టు ఏరియా జనరల్ మేనేజర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బండి వెంకటయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ, అదేవిధంగా ఎస్ఓటు జిఎం గా బాధ్యతలు స్వీకరించిన రాముడు కి శుభాకాంక్షలు తెలిపిన సీఐటీయు బ్రాంచ్ నాయకత్వం అనంతరం ఒక్కొక్కరుగా పరిచయం చేసుకున్నారు.కార్మిక సంఘం నాయకులు జీఎంతో మాట్లాడుతూ గతంలో ఓసిపి త్రీ ప్రాజెక్టు నందు చాలా సంవత్సరాలుగా వివిధ అధికారిక బాధ్యతలలో తనదైన శైలిలో రాణించినటువంటి బండి వెంకటయ్య మరల ఆర్జిటు ఏరియాలో జనరల్ మేనేజర్ గా పదోన్నతి పై రావడం పట్ల సిఐటియు నాయకత్వం హర్షం వ్యక్తం చేశారు.కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని సింగరేణి సంస్థను రక్షించుకుంటూ సింగరేణి కార్మికుల సంరక్షణలో ప్రధాన పాత్ర పోషించాలని జిఎంకి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అర్జిటు ఏరియా సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి జిల్లా నాయకుడు ఉల్లి మొగిలి,ఉపాధ్యక్షుడు వెంకన్న,శ్రీహరి,ఓసీపీ త్రీ ఫిట్ సెక్రటరీ సారంగం,అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ వినేష్,నరహరి రావు, సంపత్, రామ్ ప్రసాద్, రామ్ సాగర్,వెంకట నరసయ్య,శివ కుమార్, సాంబరావు,భూమయ్య, సంపత్, ప్రశాంత్, ఆంజనేయులు,రవికుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా మదర్ షా వలి ఉర్సు ఉత్సవాలు

**నవంబర్ 20 న్యూస్ తెలంగాణ ప్రతినిధి**

ముఖ్య అతిథులుగా కల్వకుర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్ నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో సుభాష్ నగర్ కాలనీలో19 వ వార్డు సుభాష్ నగర్ లొ హా్జ్రత్ సయ్యద్ జిందా మధార్ షా ఔలియా దర్గా యందు ఘనంగా గంధం నిర్వహించారు.ఇట్టి గాందోత్సవం లొ కల్వకుర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్ పాల్గొన్నారు.వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ఎంతో పవిత్రంగాహా్జ్రత్ జిందామధార్ షా ఒలియా దర్గా దగ్గర గాందోత్సవ పండగ ఎంతో ఘనంగా నిర్వహిస్తారని నిర్వహించిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆ అల్లా కృప వల్ల కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ నాయకులు సాదిక్, తాహీర్,షకీల్, అలీం,సోఫి,తయ్యుబ్,సుభాని,ఖయ్యుమ్,హిమాయత్ , మాసూమ్,మరియు వార్డు సభ్యులు, యూవకులు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి తరలిస్తూ పట్టుబడ్డ యువకులు

### వివరాలు వెల్లడించిన సిఐ నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం న్యూస్ తెలంగాణ నవంబర్ 19:** గంజాయి తరలిస్తూ పట్టుబడ్డ యువకులు మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. మెట్ ల్లి పట్టణానికి చెందిన లోకిని వంశీ, కోయల్ కార్ రమేష్, లోకిని విగ్నేష్ లు ఒకే ద్విచక్ర వాహనం పై ఆర్మూర్ నుండి మెట్ పల్లి జాతీయ రహదారి వెంట వస్తుండగా బండలింగాపూర్ క్రాసింగ్ వద్ద ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ కుమార్ వాహనాలు తనిఖీలు చేస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా నిజామాబాద్ కు చెందిన అజార్ అనే వ్యక్తి దగ్గర గంజాయి కొనే వారని తెలిపారు. వారి వద్ద నుండి 220 గ్రాముల గంజాయి, మూడు సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం పరుచుకుని ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఎవరైనా గంజాయి మత్తు పదార్థాలు అమ్మిన సేవించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్ ఐ ఏ అనిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన పగడాల

**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) నవంబరు20**



ఖమ్మం 32 వ డివిజన్ కార్పొరేటర్ దొణవాన్ సరస్వతి రవి నాయక్ అమ్మగారు దోణవాన్ బదిలీ.బుదవారం స్వర్గస్తులైన విషయాన్ని తెలుసుకొని వారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించిన ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు . ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రుద్ర గాని ఉపేందర్ తోట వీరభద్రం, కన్నం ప్రసన్న కృష్ణ, డోన్ వన్ శ్రీను , నరేష్ మరియు అడ్వకేట్ హరి తదితరులు పాల్గొన్నారు

## యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు


**-పూర్ణకుంభం తో స్వాగతం పలికిన అర్చకులు.**

**-స్వామివారి అభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు.**



**న్యూస్ తెలంగాణ,హైద్రాబాద్** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారినీ దర్శించుకున్న తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,నరసింహ స్వామిని దర్శించుకొని అభిషేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం ఆలయ అర్చకులు సంప్రదాయంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రధానాలయ ముఖ మండపంలో వేద పండితులు మంత్రి శ్రీధర్ బాబుకి వేదాశీర్వచనం అందించారు.

## రొంపికుంటలో పలు శుభ కార్యక్రమాలలో పాల్గొన్న దుద్దిల్ల శ్రీను బాబు



**న్యూస్ తెలంగాణ,కమాన్ పూర్** కమాన్ పూర్ మండలంలోనీ రొంపికుంట గ్రామ మాజి సర్పంచ్ కుందారపు బాపు మనువని నామకరణ మహోత్సవ కార్యక్రమములో పాల్గొన్న శ్రీ దుద్దిల్ల శ్రీను బాబు, రొంపికుంట గ్రామానికి చెందిన భూతగడ్డల పూజిత ప్రశాంత్ ల కుమారుని మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.వారి వెంట కమాన్ పూర్ మండల అన్ని విభాగాల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.